నిష్పక్షపాత వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి ®

TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 18-06-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 66 రూ॥ 6.00

# “ భూముల చెర” “నిబంధనలు పాతర”! ఎపిసోడ్-1




## ఎవరు ఈ “సీతారామయ్య” త్వరలో

## సర్వే నెంబర్ “327 పైకి” లో అనే పదంతో

# 3000 కోట్ల “భూ” కుంభకోణం!

# సర్వే నెంబర్ “327 పైకి” లో


# కబ్జా కనిపించడం లేదా?



చీఫ్ ఎడిటర్

కట్టా రాఘవేంద్రరావు


9063524196, 9908658888





- గత పాలకులు చేసిన తప్పు సరిదిద్దరా!
- షేక్ పేటలో సర్వే నెంబర్ 327 పైకి లో దారుణం ఆపరా!
- ప్రభుత్వం ఆ భూమి స్వాధీనం చేసుకోదా!
- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ద్వంద్వ వైఖరికి కారణం!
- ముట్టిందెంత పైకం?

## ప్రతిపక్షంలో వున్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి భూ ఆక్రమణపై స్పందించారు గుర్తుందా?




- ప్లాట్లు చేసి అమాయకులను మోసం చేస్తున్నా అడ్డుకోరా!
- ప్రభుత్వ భూమి పరుల పాలైన సంగతి చూడడం లేదా!
- దర్జాగా భూ దోపిడీ చేసినా పట్టించుకోరా!
- ప్రభుత్వ భూమి ప్రైవేటు పరం చేసిన వాళ్లను వదిలేస్తారు?
- తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాళ్లను శిక్షించరా!
- ఆక్రమించుకున్న భూమిలో రియల్ వ్యాపారం వదిలేస్తారా!

హైదరాబాద్,నేటిధాత్రి:

అది లెక్క ప్రకారం పక్కగా ప్రభుత్వ భూమి. అయితేనేం రాయించుకునే వారికి, అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్లు రాసిచ్చేవారున్నారు. అలా తెలంగాణలో పదేళ్ల కాలంలో ఎంతో విలువైన స్థలాలు రాయించుకొని మాయం చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలు కూడా పూర్తి చేసుకున్నారు. రియల్ వ్యాపారం చేస్తూ వేల కోట్లకు పడగలెత్తుతున్నారు. భూ వ్యాపారం మాఫియాగా మార్చేశారు. దర్జాగా బెదిరింపులు చేసి భూములు ఆక్రమించుకునే వాళ్లు లెక్కలేనితనంగా కబ్జాలు చేశారు. మరి కొందరు గత ప్రభుత్వ పెద్దల అండతో అధికారులను బెదిరించి రాయించుకున్నారు. అదేదో సినిమాలో హుస్సేన్ సాగర్ నాదే, చార్మినార్ నాదే అన్నట్లు ప్రభుత్వ పెద్దల చలవతో కనపడిన భూములు రాయించుకున్నవారున్నారు. అలా చేయడం వల్ల అటు స్వామి కార్యం,ఇటు స్వకార్యం రెండూ నెరవేరుతాయి. కొట్టేసిన భూముల్లో ప్రభుత్వ పెద్ద పాత్ర పైకి కనిపించదు. రాయించుకొని వ్యాపారం చేసుకున్న వారు అమ్ముకొని లాభాలు వెనకేసుకుంటారు. తర్వాత కొన్న వాళ్లు ఇబ్బందులకు గురౌతారు. అమ్మే వారికి కొనేవారు లోకువ. ఇంకే ముంది తేరగా వచ్చిన భూమిని ఫలహారం చేసి అమ్మేసుకుంటారు. సామాన్య ప్రజలకు ఇవ్వడానికి ప్రభుత్వ భూమి లేదని బొంకిన గత పాలకులు అయిన వారికి మాత్రం ఎకరాల కొద్ది రూపాయి ఖర్చు లేకుండా అప్పగించారు. కోట్ల రూపాయల వ్యాపారం చేసుకున్నారు. వచ్చిన లాభాలలో వాటాలు పంచుకున్నారు.ప్రభుత్వ భూమిని సొంత భూమిగా మార్చుకొని అమ్ముకుతింటున్నారు. ధరణి తెచ్చాం... అక్రమాలకు చెక్ పెడతాం..ప్రభుత్వ భూములు కాపాడతామని చెప్పిన వాళ్లు వెనకుండి నడిపిన భూ భాగోతాలలో ఇదొకటి.సుమారు3 వేల కోట్ల భూమిని మైసూర్ పాక్ నమిలేసినంత ఈజీగా మింగేశారంటే అర్థం చేసుకోవచ్చు. అసలు ఎవరి భూమి! ఎవరు కాజేస్తున్నారు. ఎందుకు దోచేస్తున్నారు అని అడిగే దిక్కు లేకుండా చేశారు. ప్రభుత్వం తమ చేతుల్లో వుందని ఇష్టానుసారం భూమలు మింగేశారు. అలా మింగిన భూముల్లో ఇది ఒకటి.

ఒకప్పుడు నగరశివారు. ఇప్పుడు నగరంలో అదొక పార్ట్. షేక్ పేట అంటే భూ వ్యాపారంలో హాట్ కేక్. అలాంటి ప్రాంతంలో ప్రభుత్వ భూములున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో మొదలైన భూముల చెర ఇప్పటికీ కొనసాగుతూనే వుంది. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం ఆగడం లేదు. ఎవరు పాలకులుగా వుంటే వాళ్లు, వాళ్ల అనుయాయులు, అనుచరులు, పార్టీ నేతలు, సన్నిహితులు, స్నేహితులు ఇలా పార్టీ పేరు చెప్పుకొని, ప్రభుత్వ అండ చూసుకొని భూములను మింగేయడం అలవాటు చేసుకున్నారు. వ్యాపారం పేరుతో పైసాకు కూడా పని చేయని వారు కోట్లకు పడగలెత్తారు. అలాంటిదే ఈ ఘటన. షేక్ పేటలో కొందరు వ్యక్తులు కలిసి సొసైటీ పేరుతో కొత్త దుకాణం తెరిచారు. సర్వే నెంబర్ 327 పైకి మీద కన్నేశారు. దానిని అప్పనంగా మింగేశారు. దానిని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తొలుత అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ స్థల ఆక్రమణ అక్రమం అన్నారు. అది ప్రభుత్వ భూమి ఎవరూ ఆక్రమించుకోవడానికి వీలు లేదన్నాడు. అన్యాక్రాంతం కాకుండా అడ్డుకుంటానని, కాపాడతానని శపథం చేశాడు. మొత్తానికి సొసైటీ సభ్యుల మాయలో పడిపోయాడు. వారికి సహకరించాడు. ఓ సందర్భంలో గత ప్రభుత్వంలో అన్నీ తానై నడిపిన కేటిఆర్ బస్తీ దవఖాన ప్రారంభించేందుకు షేక్ పేటకు వచ్చాడు. ఆ విషయం కొందరు సొసైటీ సభ్యులు చెవిలో వేశారు. మాగంటి గోపీనాథ్ తందానా అన్నారు. అప్పటి ఉన్నాధికారికి ఆదేశం వెళ్లింది. ప్రత్యేక జీవో వచ్చింది. వెంటనే జిహెచ్ఎంసి కమీషనర్‌కు ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఇంకేముంది చకచకా ఫైలు కదిలింది.సంబంధిత తహసీల్దారుకు ఫోన్ వెళ్లింది. ప్రభుత్వ భూమి కొందరు వ్యక్తులకు దారాదత్తమైంది. ఎవరి వాటాలు వాళ్లు పంచుకున్నారు. అయితే అప్పటి నుంచి స్థానికులు ఆ భూమి ప్రభుత్వానిదని మొత్తుకుంటున్నారు. పిర్యాధుల మీద పిర్యాదులు చేశారు. ఉద్యమాలు చేశారు. పోరాడుతూనే వున్నారు. ఈ విషయం తెలిసిన అప్పటి పిసిసి. అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ స్థల పరిశీలన చేశారు. అక్కడే మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. దానిపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. కాలం గిర్రున తిరిగింది. ఆనాడు ఆ భూమిని కాపాడతామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రిగా వున్నారు. అప్పుడే రెండు వేల కోట్ల భూమి అని అన్నారు. ఇప్పుడు దాని విలువ మరిన్ని రెట్లు పెరిగింది. దాదాపు మూడు వేల కోట్ల భూమి అంటున్నారు. మరి అలాంటి భూమిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. పేద ప్రజలకు ఇల్లు నిర్మించేందుకు, ఎన్నికలలో ఇచ్చిన హామీ అమలు చేయడానికి గత ప్రభుత్వం భూములు లేవని చేతులెత్తేసింది. ఇలాంటి భూములను వ్యాపారుల చేతిలో పెట్టింది. ప్రభుత్వ భూములను కాసుల కక్కుర్తికి చీకటి ఒప్పందాలతో అప్పగించింది. దాని వెనుక వున్న వాళ్లెవరో ఈ ప్రభుత్వానికి తెలుసు. అక్కడ ఏం జరిగిందన్నదానిపై ప్రభుత్వానికి పూర్తి సమాచారం వుంది. స్వయంగా రేవంత్ రెడ్డి ఆ భూమి ఆక్రమణ అన్యాయం అని చెప్పిన సందర్భం వుంది. ఇంతకంటే సాక్ష్యాలు ఏం కావాలి. ఆధారాలు ఏం కావాలి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని ఒత్తిడి, పిసిసి అధ్యక్షుడుగా ఎన్నికల వ్యవహారాలతో ఇంత కాలం బిజీగా వున్న రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఈ భూ వ్యవహారం మీద దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో ప్రభుత్వం పేదల కోసం ఇచ్చిన భూములనే రోడ్ల కోసం ప్రభుత్వాలు తీసుకుంటున్నాయి. అలాంటిది ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని, వ్యాపారం చేసుకుంటున్న అక్రమార్కుల మీద ఉక్కు పాదం మోపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వానికి మూడు వేల కోట్ల రూపాయల భూమి మిగిలినట్లే అవుతుంది. ఇలాంటి భూములు ఆక్రమించుకొని అమాయకులైన ప్రజలకు అంటగట్టి, వారిని ఇబ్బందుల పాలు చేసే వారికి హెచ్చరిక జారీ చేసినట్లౌతుంది. లేకుంటే ఎక్కడ గుంట జాగా కనిపించినా కబ్జాలు పెట్టేవారు పెరిగిపోతారు. సామాన్యుల భూములు కూడా చెరబట్టడం మొదలుపెడతారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు కూడా గిరిజనుల భూములు ఆక్రమించుకొని, ఎన్నికల సందర్భంలో చెప్పు దెబ్బలు తిన్న వాళ్లు కూడా వున్నారు. ఈ ప్రభుత్వం మీద అలాంటి ఆరోపణలు రాకుండా, ప్రజా పాలన గొప్పదనాన్ని చూపించాలని సిఎం. రేవంత్ రెడ్డిని ప్రజలు కోరుతున్నారు.


నిర్భయంగా వార్త నిజమాసం
# నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

మంగళవారం 18-06-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 66 రూ॥ 6.00

# అప్పుడు ఎన్టీఆర్ ఇప్పుడు కేసీఆర్!




# నాడు చంద్రబాబు..నేడు హరీష్‌రావు!!

- 1989 లో ప్రజలు తనను ఓడించి తప్పు చేశారన్నారు ఎన్టీఆర్.
- 2023 ప్రజలు మరింత ఆశతో ఓడించారన్నారు కేసీఆర్.
- 1989 నుంచి 1999 వరకు టిడిపిని పార్టీని కాపాడింది చంద్రబాబు.
- ఇప్పుడు బీఆర్‌ఎస్‌ను బతికించేది హరీష్.
- 1989లో ఓడాక ఎన్టీఆర్ బయటకు రాలేదు.
- అసెంబ్లీకి కూడా వెళ్లలేదు.
- అసెంబ్లీలో అవమాన భారం భరించలేనన్నాడు.
- అసెంబ్లీలో ఉపనాయకుడిగా అప్పటి ప్రభుత్వాన్ని ఎదుర్కొన్నది చంద్రబాబే.
- పార్టీ ప్రధాన కార్యదర్శిగా పార్టీని కాపాడింది చంద్రబాబే.
- ఇప్పుడు బీఆర్‌ఎస్ కోసం కష్టపడేది హరీష్ రావే.
- ఇప్పుడు కేసీఆర్ కూడా బయటకు రావడం లేదు.
- అధికారంలో వున్నప్పుడు కూడా పెద్దగా జనాన్ని కలవలేదు.
- అప్పుడు టీడీపీ అధికారంలోకి రావడానికి బాబే కారణం.

## ఇప్పుడు బీఆర్‌ఎస్‌ను మళ్ళీ నిలబెట్టాలంటే హరీష్ తోనే సాధ్యం.

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాజకీయంలో ఎన్టీఆర్‌కు, కేసిఆర్‌కు కొన్ని పోలికలున్నాయి. సినీ రంగం నుంచి వచ్చి రాజకీయం చేసి, రాష్ట్రాన్ని పాలించిన నాయకుడు ఎన్టీఆర్. వస్తూ వస్తూనే రాజకీయ ప్రభంజనం సృష్టించారు. అంతలోనే ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. 1985లో మళ్లీ అనూహ్య విజయం సాధించిన ఎన్టీఆర్ ప్రజలకు దూరమయ్యారు. సినిమాల మీద వ్యామోహం తగ్గలేదు. దాంతో ఆయన బ్రహ్మర్షి విశ్వామిత్ర అనే సినిమా షూటింగులో మునిగితేలారు. పాలన గాలికి వదిలేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నానని, ప్రజలు తనను దేవుడిలా కొలుస్తున్నారన్న అహం ఎక్కువై జనానికి దూరమయ్యారు. 1989 ఎన్నికల్లో ఘోరంగా ఓటమి పాలయ్యారు. దాంతో ప్రజలు తనను ఓడించి తప్పు చేశారని అన్నారు. ఈ విషయంలో కేసిఆర్‌కు కూడా అంతే చేశారు. ఉద్యమ నాయకుడిగా, తెలంగాణ సాధకుడిగా ప్రజలు కేసిఆర్‌ను ఆదరించారు. సంక్షేమ పథకాల అమలుతో ఆయనను గుండెల్లో పెట్టుకున్నారు. రెండుసార్లు గెలిపించారు. ఆయన ప్రగతి భవన్‌కే పరిమితమై ప్రజలకు దూరమయ్యారు. 2023 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కూడా ఆయన మళ్లీ ప్రజలకు చేరువౌతానని చెప్పలేదు. కాలేదు. ఓడిపోయి ఆరు నెలలు గడుస్తున్నా ఆయన జనం మధ్యకు విచ్చింది లేదు. కాకపోతే పార్లమెంటు ఎన్నికల్లో ఓ ఇరవై రోజులు బస్సు యాత్ర చేశారు. ప్రజలు ఆత్యాశకుపోయి ఓడించారనే అర్ధమొచ్చేలా మాట్లాడారు. ఒక రకంగా చెప్పాలంటే ప్రజా తీర్పును గౌరవించడం లేదన్న అర్థంలోనే మాట్లాడారు. 1989 ఎన్నికల తర్వాత ప్రతిపక్ష నాయకుడిగా ఎన్టీఆర్ పెద్దగా అసెంబ్లీకి హజరు కాలేదు. అప్పుడప్పుడు, అడపా దడపా అన్నట్లు వచ్చేవారు. ఆ సమయంలో అప్పటి పాలక పక్షం ఎన్టీఆర్‌ను తూర్పారపడుతుండేంది. అసెంబ్లీలోనే ఆట పట్టిస్తుండేది. దాంతో ఎన్టీఆర్ అసెంబ్లీకి రావడం మానేశారు. ఆ సమయంలో అటు పార్టీని, అసెంబ్లీ సమావేశాలను చంద్రబాబు నాయుడే సమన్వయం చేసేవారు. ఉమ్మడి రాష్ట్రం మొత్తం తిరుగుతూ పార్టీని బలోపేతం చేశారు. తీరా ఎన్నికల సమయం దగ్గర పడిన వేళ ఈనాడు పత్రిక ఎత్తుకున్న సారా నిషేద ఉద్యమాన్ని ఎన్టీఆర్ భుజాన వేసుకున్నారు. రాష్ట్రంలో పర్యటనలు చేశారు. అటు చంద్రబాబు ఆ కార్యక్రమాల రూపకల్పన, పర్యవేక్షణ చేసేవారు. ఇప్పుడు బిఆర్ఎస్ విషయంలోనూ అదే జరుగుతోంది. తెలంగాణ ఉద్యమ సమయం మొత్తం కేసిఆర్‌కు తోడుగా నిలిచింది ఒక్క హరీష్‌రావే. ప్రభుత్వంలో కొన్ని సార్లు ప్రాధాన్యత, మరి కొన్ని అప్రదాన్యత వున్నా, ఆయన సర్ధుకుపోయారు. ఇప్పుడు మళ్లీ హరీష్‌రావు అవసరం పార్టీకి వచ్చింది. కేసిఆర్ ఎలాగూ ఈ ఐదేళ్ల పాటు బైటకు రాడు. ఎవరు ఔనన్నా, ఎవరు కాదన్నా ఇదే ముమ్మాటికీ నిజం. మళ్లీ బిఆర్ఎస్‌ను తన భుజాల మీద వేసుకొని నడిపించాల్సిన బాధ్యత హరీష్‌రావు వంతే అవుతుంది. ఏ నాయకుడైనా సరే..ఎంత పెద్ద నాయకుడైనా సరే జనంలో లేకపోతే అంతే..జనాన్ని దూరం చేసుకంటే అంతే... ఇప్పటికైనా కేసిఆర్ తెలుసుకోవాల్సింది ఒక్కటే. గెలిచినా ఓడినా, జనంలో వుంటేనే పార్టీకి మనుగడ. నాయకుడికి భవిష్యత్తు. ఇవి కేసిఆర్‌కు తెలియక కాదు. జనమంటే చులకన.

### జనమంటే గొర్రెలని నమ్మకం. అదే వారిని నిండా ముంచింది.

దీనికి తోడు తన చుట్టూ వుండే భజన సంఘం చెప్పిందే వినడం నాయకులకు ఆశని పాతం. కేసిఆర్ పక్కన వుండేది కొందరే..అందులో ఎక్కువ ముందుండేది ఒక్కడే. ఆ ఒక్కటే బిఆర్ఎస్ పార్టీ సర్వనాశనమయ్యేందుకు దారి తీసిందనేది అందరూ చెప్పే మాటే. ఒకప్పుడు ఎప్పుడూ జనంతో, జనంలో వుండే కేసిఆర్ జనానికి దూరమయ్యాంటే కారణం సంతోష్. ఇది తెలంగాణ మొత్తం చెప్పే మాట. కేసిఆర్ బంధువులు అనే మాట. బిఆర్ఎస్ నాయకులు ఆరోపించే మాట. ఉన్నతాదికారులు కూడా నోరెత్తకుండా, మనసులో నిత్యం తిట్టుకున్న మాట. ఇప్పటికీ కేసిఆర్ ప్రజల దగ్గరకు రాకపోవడానికి, వచ్చిన వారిని కలవకపోవడానికి కూడా కారణం సంతోషే అంటారు. కాని ఇక్కడ మనం లోతుగా ఆలోచించాల్సిన అవసరం కూడా వుంది. సంతోష్ వద్దంటే ఆగే కేసిఆర్ మనకెందుకు అన్నది తెలంగాణ సమాజం ఆలోచించింది. అయినా కేసిఆర్‌లో మార్పు ఎందుకు రావడం లేదు?

ఇది ఎవరైనా సరే లోతుగా ఆలోచించాల్సిన విషయం. కేసిఆర్ ఇప్పుడే కాదు..ఎప్పుడూ జనంలోకి రావడానికి ఇష్టపడడు. ఆయన కూర్చున్న దగ్గర నుంచి చేసే ఆదేశాలు అమలు కావలని కోరుకుంటాడు. ఉద్యమ నేపథ్యం కూడా ఓసారి బాగా పరిశీలించి చూస్తే ఎన్నికలు వుంటే తప్ప కేసిఆర్ బైటకు రాడు. ఇది ముమ్మాటికీ నిజం. ఈ విషయం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా చెప్పార ఎన్నికలంటే కేసిఆర్‌కు ఒక జూదం లాంటిది. ఎప్పుడూ ఎన్నికలు వుండాలని కోరుకునే వ్యక్తి. ఎన్నికలు వుంటే తప్ప ఆయన బైటకు రాడు. ఎన్నికలు ముగిసిన వెంటనే ఆయన జనానికి దూరమౌతాడు. ఇదే గతంలో జరిగింది. కాకపోతే అప్పుడు జనం ఆకాంక్ష వేరు. ఇప్పుడు జనం అవసరాలు వేరు.

### ఒక తరం మారింది. కొత్త తరం వచ్చింది.

ఒకప్పుడు తెలంగాణ అవసరాలు వేరు. ఇప్పుడు అవసరాలు వేరు. గతంలో నీరుకావాలి. పంటలు పండాలి. రైతు బతకాలి. ఓ వైపు రైతు బతకాలని చెప్పిన కేసిఆర్ మరో వైపు రియల్ రంగాన్ని ప్రోత్సహించారు. తెలంగాణ భూములు ధరలు విపరీతంగా పెంచారు. దాంతో సాగుచేసుకునే రైతు కూడా భూములు అమ్ముకున్నాడు. అప్పటికప్పుడు వచ్చిన సొమ్మును చూసి మురిసిపోయాడు. ఇప్పుడు ఎకరం భూమి కొనాలంటే బాధపడుతున్నాడు. భూమి అన్నది అందరిది. అది అందరికీ అందుబాటులో వుండాలి. భూముల ధరలు పెరిగితే సామాన్యుడు బతకలేడు. రైతు సాగు చేయలేడు. సాగును నమ్ముకొని బతకలేడు. తెలంగాణ వచ్చిన తర్వాత ఇంట్లోనుంచి బైటకు రాకుండా ప్రగతి భవన్‌లో వుంటూ, ఫామ్ హౌజ్‌కు చక్కర్లు కొడుతూ కాలయాపన చేశాడు. ప్రజలకు, కేసిఆర్‌కు మధ్య దూరం పెరిగిపోయింది. ఉద్యమ బంధం తెగిపోయింది. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించుకున్నారు. అలా కాంగ్రెస్ గెలిచిందో లేదో, ఇలా లబోదిబో మంటూ లేనిపోనివి కేసిఆర్ ప్రచారుం చేశాడు. ఇక తెలంగాణ ఆగమైపోయిందని గుండెలు బాదుకున్నాడు. కేసిఆర్ మొసలికన్నీరు తెలంగాణ ప్రజలు గ్రహించారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదు. పార్లమెంటులో పది సీట్లు వస్తే కేంద్రంలో చక్రం తిప్పేవాళ్లమని ఇప్పుడు అంటే ఏముంది. ఇక్కడ చంద్రబాబు గురించి కొన్ని విషయాలు చెప్పుకోవాలి.

### చంద్రబాబులో వున్న నాయకత్వ లక్షణం ఏ నాయకుడికి లేదు.

ఎందుకంటే ఆయన అధికారంలో వున్నా, ప్రతిపక్షంలో వున్నా ఏనాడు ప్రజలకు దూరంగా లేడు. ఏనాడు ఆయన ఇంటికి పరిమితం కాలేదు. 1995లో ఆయన ముఖ్యమంత్రి అయిన నుంచి ఎప్పుడూ ప్రజల్లోనే వుంటూ వచ్చారు. 2004లో ఓడిపోయినా ఆయన ఇంట్లో ఏనాడు కూర్చోలేదు. ఐదేళ్లపాటు ఆయన జనంలోనే తిరిగారు. తర్వాత 2009 మళ్లీ ఓడిపోయారు. అయినా ఆయన రాజకీయాలు వదిలేసుకోలేదు. జనాన్ని నిందించలేదు. ఉమ్మడి రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టాడు. రాష్ట్రం విడిపోయాక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. అప్పుడు కూడా ఆయన ఏనాడు ప్రజలకు దూరంగా లేరు. అటు పాలన, ఇటు పార్టీ, అమరావతి నిర్మాణం, పెట్టుబడలు ఆకర్షణ కోసం విదేశీ ప్రయాణాలు, పరిశ్రమల స్థాపన, పోలవరం నిర్మాణం వంటి వాటిపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టారు. ప్రతి సోమవారంను పోలవరం రోజుగా నామకరణం చేశారు. ఆ రోజు పోలవరం సందర్శన, లేకుంటే పోలవరం సమీక్ష జరిపేవారు. రాష్ట్ర ప్రయోజనాల మీద అంకిత భావం వున్న నాయకుడు అలా వుండాలి. అలా ఆయన నిత్యం ప్రజల్లో వుంటే చంద్రబాబుకు పబ్లిసిటీ పిచ్చి అంటూ కేసిఆర్ లాంటివాళ్లు ఎగతాలిచేశారు. మరి ఇప్పుడేం కేసిఆర్ ఏం మాట్లాడతారు? ప్రజలు మళ్లీ చంద్రబాబును ఈ వయసులో కూడా ఎందుకు కావాలనుకున్నారు. అదే చంద్రబాబు విషయంలో ఏనాడు ఏ కోటరీ లేదు. వున్నా అది కుటుంబ కోటరీ కాదు. సాక్ష్యాత్తు హరికృష్ణను కూడాదూరం పెట్టాడు. తోడల్లుడు వెంకటేశ్వరరావును పక్కన పెట్టాడు. కాని కేసిఆర్ బంధువలందరనీ చేర్చుకున్నాడు. కుటుంబ పాలన సాగించాడు. సంతోష్ చెప్పిందే విన్నాడు. జనం ఆకాంక్షలు పెడచెవినపెట్టాడు. ఇదే చంద్రబాబుకు కేసిఆర్‌కు వున్న తేడా. అందుకే ఈ వయసులో కూడా చంద్రబాబు సునామీ సృష్టించాడు. చంద్రబాబు ఆనాడైనా ఈనాడైనా ఎవరినీ నమ్ముకోలేదు. తనను తాను నమ్ముకున్నాడు. పార్టీని కాపాడుకుంటూ వచ్చాడు. తరాలు మారినా మారాని పార్టీ యంత్రాంగాన్ని తయారు చేసుకున్నాడు. అందుకే మళ్లీ మళ్లీ గెలుస్తున్నాడు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
18-06-2024 మంగళవారం

# కొత్త కలెక్టర్ పై కోటి ఆశలు.

- భూ అక్రమాలు, అక్రమ కట్టడాలు, పంట నష్ట పరిహారం
- అందని ప్రభుత్వ పథకాలు,అక్రమార్కులపై కొరడా.
- అధికారులపై చర్యలు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తోనే సాధ్యం.
- వేయికళ్లతో ఎదురుచూస్తున్న మండల ప్రజలు.



కలెక్టర్ రాహుల్ మిశ్రాకు స్వాగతం పలుకుతున్న కార్యాలయ సిబ్బంది

మహాదేవపూర్,నేటిధాత్రి :
భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గా రాహుల్ శర్మ కు ప్రభుత్వం నియమించడంతో ఆదివారం కలెక్టర్ బాధ్యతలను స్వీకరించిన రాహుల్ శర్మ పై మహాదేవపూర్ ఉమ్మడి మండల ప్రజల తమ సమస్యలు ఇప్పుడైనా నెరవేరుతాయని కోటి ఆశతో ఎదురుచూడడం జరుగుతుంది. గత ప్రభుత్వం నుండి కొత్త రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తయితున్నప్పటికీ, సమస్యలు మాత్రం ఉమ్మడి మండల ప్రజల కు వెంబడిస్తూనే ఉన్నాయని, అధికారుల నిర్లక్ష్యం పథకాల నుంచి పేద ప్రజలు దూరమవుతున్న పరిస్థితులు ఒకవైపు అయితే, ప్రభుత్వ భూములకు దళారులు కన్నేసి ఆక్రమించుకోవడం, పంచాయతీ చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రభుత్వ ప్రైవేటు భూముల్లో బహుళ నిర్మాణాలు చేపట్టడం, పంట నష్టం వైద్య సదుపాయం, పేదలకు కనుమరుగైన విద్య లాంటి అనేక సమస్యలు ఉమ్మడి మండల ప్రజల వెంటాడుతూనే ఉండడం, ప్రజావాణి సమస్యల పరిష్కార వేదికగా అనుకున్న పేదలకు ఉపయోగం లేకపోవడం, ప్రత్యేక అధికారుల పాలన కొనసాగడం ఉమ్మడి మండల పేద ప్రజలకు మరింత శాపంగా మారి, ఉచిత విద్యుత్ ,గ్యాస్ సబ్సిడీ ,కాగితాలకే పరిమితం కావడం తో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్పైనే మారుమూల ప్రాంతాల ప్రజలు ఇప్పుడైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నారు.

మండలాల్లో ప్రభుత్వ భూమి ఆక్రమణ పెద్ద మొత్తంలో విక్రయం, ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ సర్వే నంబర్ 600 బంజరు, సర్వేనెంబర్ 473 పై తెలిపిన సర్వేనెంబర్ లకు ఆనుకొని ఉన్న మరికొన్ని ప్రభుత్వ భూములు అక్రమ పట్టాలు చేసి భారీగా విక్రయాలు చేస్తున్నారు. పంచాయితీ చట్టానికి విరుద్ధంగా పంచాయతీ అనుమతులు కొనకుండా పెద్ద మొత్తంలో విశాల భవనాల నిర్మాణాలు కొనసాగిస్తున్నారు, కాళేశ్వరం మహాదేవపూర్ మండల కేంద్రం పలిమెల మండలంలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబర్లు సర్వేనెంబర్ 129 142 తో అక్రమ కట్టడాలు కట్టడం పెద్ద మొత్తంలో కొనసాగుతుంది. ప్రభుత్వ భూములు,కుంటలు ఆక్రమణ కొనసాగుతూ విక్రయాలు జరపడం, పంచాయతీ అనుమతి లేకుండానే అక్రమ కట్టడాలు కొనసాగించడం జరుగుతుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు కొనసాగడం జరుగుతుంది. ప్రత్యేక అధికారులు కనుసైగల్లో ఈ వ్యవహారాలు కొనసాగుతున్నాయని ఉమ్మడి మండలమంతా కూడా వస్తుంది.

ఉమ్మడి మండలంలోని వ్యవసాయం చేస్తున్న రైతులకు, విద్యార్థులకు వ్యవసాయం విద్య వైద్యం అనేది ఒక అందని ద్రాక్షలా మారిపోయిందని చెప్పక తప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం యావత్ తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయం మరియు మంచి నీటి కొరకు మండలంలోని అంబటిపల్లి కన్నెపల్లి అన్నారం గ్రామాలకు కలిపి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు లక్ష కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగింది. రైతులకు చుక్క నీరు అందక అప్పు తెచ్చి పంటలను పండించుకున్న రైతులకు, ప్రాజెక్టు బ్యాక్ వాటర్ బారినపడి వేలఎకరాల వ్యవసాయం ముంపుకు గురికావడంతో ఉమ్మడి మండలంలోని రైతులు ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి. 2021 సంవత్సరం లో మూడుసార్లు వచ్చిన అకాల వర్షాలు గులాబ్ తుఫాన్ కారణంగా ప్రతిసారి 18 నుండి 25 వేల ఎకరాల వరకు బ్యాక్ వాటర్ ముక్కుతో భారీ మొత్తంలో పంట నష్టం వాటిల్లింది ప్రాజెక్ట్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు జిల్లా అధికారులు పంట నష్టం సర్వే మాత్రం చేయడం ఆపడం లేదు కానీ సర్వే రిపోర్ట్ వచ్చినప్పటికీ ఇప్పటివరకు మండలంలోని రైతులకు పంట నష్టం పరిహారం మాత్రం తమకు వస్తుందన్నది ఒక కలగానే మిగిలిపోయింది.

ఉమ్మడి మండలంలో ప్రభుత్వ పాఠశాల అంటేనే విద్యార్థులకు గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ విద్య పై అసహ్యానికి గురి చేసేలా చేసింది విద్యాశాఖ, అయిన ప్పటికీ పేద ప్రజలు ప్రభుత్వ పాఠశాలను నమ్ముకొని తమ పిల్లలను పాఠశాలలకు పంపిస్తున్నప్పటికీ మౌలిక వసతులు కరువై ఉపాధ్యాయుల నియమకం లేకపోవడం విద్యాధికారులు మారుమూల ప్రాంతాల పాఠశాలలపై దృష్టి పెట్టకపోవడం ఉమ్మడి మండలంలో సుమారు 45 పాఠశాలలు విద్యార్థులు లేక మూతపడి దశలో ఉన్నప్పటికీ విద్యార్థులకు ఉన్న పాఠశాలలకు కూడా సముచిత ఉపాధ్యాయులు లేకపోవడం, మండల మరియు జిల్లా అధికారులు పర్యవేక్షించకపోవడం కొత్త విద్య సంవత్సర ప్రారంభానికి కూడా అనేక పాఠశాలలు నోచుకోకపోవడం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల మౌలిక వసతులకు సంబంధించి నిర్మాణ పనులు నేటికీ కొనసాగడం పాఠశాలల్లో విద్యార్థులను చేర్చడంలో ఉపాధ్యాయులు విద్యాశాఖ నిర్లక్ష్యం నేడు మారుమూల ప్రాంత పేద విద్యార్థులకు విద్య కు నోచుకోకుండా ఉండటం ఉమ్మడి మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి అనేక సమస్యలు కలిగి ఉన్నాయి.

నాలుగు మండలాలతో పాటు పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలోని అహేరీ నియోజకవర్గంలోని 30 గ్రామాలకు సంబంధించిన ప్రజలు వైద్య సహాయం కోసం మహదేవ్పూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి రాక తప్పదు. ప్రభుత్వం దశాబ్దాల క్రితం మహదేవ్పూర్ సమితి గా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటైన సామాజిక ఆసుపత్రి నాలుగు మండలాలు, పక్కరాష్ట్ర ప్రజలు దీనిపై ఆధారపడి ఉన్నప్పటికీ సామాజిక ఆసుపత్రి సరైన సదుపాయాలు లేకపోవడం, వైద్య పరీక్షలకు సంబంధించి అనేక పరికరాలు లేకపోవడం ప్రత్యేక విభాగానికి సంబంధించిన వైద్యుల ను,నియమించకపోవడం,మహిళలకు ప్రత్యేక వైద్యురాలు లేకపోవడం గర్భవతి మహిళలకు అత్యవసర సమయంలో ఆపరేషన్ కొరకు జిల్లా కేంద్రం లేదా ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించడం జరుగుతుంది.
ఉమ్మడి మండలంలోని ఇందిరా కాంతి పథకం, అంగన్వాడి గిరిజన సహకార సంస్థ, చెరువుల సంరక్షణ ఇరిగేషన్ శాఖ రోడ్డు మరియు భవనాలకు సంబంధించి శాఖలు ప్రజలకు అందించవలసిన సదుపాయాలు పథకాలకు నోచుకోకుండా ఉన్నత అధికారులు మారుమూల ప్రాంతాల్లో ఆయా శాఖలకు సంబంధించిన కిందిస్థాయి అధికారుల పర్యవేక్షణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన పథకాలు గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల విషయాల్లో కిందిస్థాయి అధికారులపై నిఘా ఉంచకపోవడంతో, అనేక శాఖల అధికారులు ప్రజలకు పథకాల నుండి గ్రామాల కు అభివృద్ధి నుండి దూరం చేయడంతో పాటు గ్రామాల్లో కనీస సౌకర్యాలను కూడా అందించడంలో విఫలం కావడం జరుగుతుంది. గతంలో ప్రభుత్వాలు ఆయా శాఖలకు సంబంధించి ప్రభుత్వం అందించిన అభివృద్ధి పథకాలు లేక గ్రామాల అభివృద్ధి పథకాలు ప్రజల వద్దకు ఇంతవరకు చేరాయని శాఖల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించేవారు. కానీ ఇప్పుడు సాంకేతిక రంగాన్ని సాగు చేసుకుని సమీక్ష సమావేశాలకు బదులు శాఖలకు సంబంధించిన గ్రూప్ లో వివరాలను అందించడం అంతా పేస్ట్ కాపీ ఇలాంటి వ్యవహారాలను కొనసాగిస్తూ అధికారులు గ్రామీణ ప్రాంతాల ప్రజలను అలాగే గ్రామాలను కాగితాల్లోనే అభివృద్ధి అని చూపడం వరకు పరిమితం చేయడం జరిగింది. మారుమూల ప్రాంతాల ప్రజల సమస్యలను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారుల పర్యవేక్షణ లోపాన్ని పసిగట్టి పథకాలు అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పనుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ పేద ప్రజలు కొత్త కలెక్టర్ పై పెట్టుకున్న నమ్మకాన్ని పథకాలను మహాదేవపూర్ ఉమ్మడి మండల ప్రజల వద్దకు చేరేలా చర్యలు తీసుకుంటారని ఉమ్మడి మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులను సన్మానం చేసిన వాకింగ్ టీం

వనపర్తి ,నేటిధాత్రి:
వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులుగా నూతనంగా ఎన్నికైన దొంత అశోక్. ఏ . యాదగిరిని వాకింగ్ టీం సభ్యుల ను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాగ బంది యాదగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి దాచ లక్ష్మీనారాయణ మారం బాలేశ్వర శెట్టి గోనూరు వెంకటయ్య వాకింగ్ టీం సభ్యులు భాస్కర్ రెడ్డి సుదర్శన్ రవి సుదర్శన్ రెడ్డి ధర్మారెడ్డి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాగబంది యాదగిరి దాచ లక్ష్మీనారాయణ కొత్తగా ఎన్నికైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకుల ను అభినందించారు

## మజిద్ ఏ కౌసర్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు.



చిట్యాల,నేటిధాత్రి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని మజీద్ ఏ కౌసర్ ఆవరణలోని ఈద్గాలో చిట్యాల చుట్టూ ప్రక్కల గ్రామాలైన నవాబుపేట ఏఆర్ పల్లి సి.ఆర్ పల్లి తిరుమలాపూర్ గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. ఈ పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ లలో బక్రీద్ పండుగ ఒకటి ఈ పండుగ త్యాగానికి సహనానికి ప్రతీకగా నిలుస్తుందని మహమ్మద్ ప్రవక్త బోధనలను పాటించాలని సాటివారిపై దయా కరుణ చూపాలని ఈ పండుగ యొక్క విశ్వాసం తమకు ఉన్నదాంట్లో ఇతరులకు పంచి పెట్టే దాతృత్వం ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని మహమ్మద్ ప్రవక్త బోధనలనుఆయన తెలియజేశారు ఈ సమావేశంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అజ్మత్ మియా జనరల్ సెక్రెటరీహైదర్ పాషా ఉపాధ్యక్షులు షఫీ పాషా జాయింట్ సెక్రెటరీ అక్బర్ ట్రెజరర్ షేక్ హుస్సేన్ కమిటీ సభ్యులైన శంషుద్దీన్ ఆటో అంకుష్ మునీర్ సాజిద్ ఉమ ఫ్ ఆరిఫ్ సలీం జలీల్ యూసుఫ్ అంకుసు మొదలగు వారు పాల్గొని ఆ లింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు

## ప్రమాదవశాత్తు గీత కార్మికుడు మృతి

జైపూర్,నేటిధాత్రి:



మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన బొంగోని రమేష్ గౌడ్ అనబడే గీత కార్మికుడు శనివారం రోజున ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడి మృతి చెందడం జరిగింది. కిష్టాపూర్ గ్రామానికి చెందిన బొంగోని రమేష్ గౌడ్ గీత కార్మికుడిగా తన కులవృత్తిని చేస్తూ జీవనం గడిపేవాడు. రోజువారీ గానే శనివారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కిన క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారీ కింద పోవడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే మంచిర్యాలలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గంలో మరణించాడు. మృతునికి భార్య, కుమార్తె,కుమారుడు ఉన్నారు.

## చుక్కల దుప్పిని రక్షించిన ముదిగుంట గ్రామస్థులు

### వైద్యం అందించి అడవిలో వదిలేసిన అటవీ అధికారులు

జైపూర్, నేటిధాత్రి:
మంచిర్యాల రేంజ్ పరిధిలోని జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి ఆదివారం రోజున దారి తప్పి వచ్చిన చుక్కల దుప్పిని కుక్కలు తరుముతుండగా గ్రామస్తులు రక్షించి అటవీ అధికారులకు అప్పగించారు. వివరాల్లోకే వెళ్తే... ముదిగుంట గ్రామ శివారులో తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టి.జి.ఎఫ్.డి.సి) కి చెందిన నీలగిరి ప్లాంటేషన్ లలో సంచరించే చుక్కల దుప్పిని చూసిన కుక్కలు వెంట పడ్డాయి.వాటి బారి నుంచి తప్పించుకునే క్రమంలో పక్కనే ఉన్న ముదికుంట గ్రామం నుంచి పరిగెడుతూ దుప్పి స్పృహ తప్పి పడిపోయింది. దీనిని గమనించిన గ్రామస్తులు కొందరు దుప్పి వెంట పరిగెడుతూ వచ్చిన కుక్కలను తరిమివేసి ఆ దుప్పి ని రక్షించారు. గ్రామస్తులు ఆ దుప్పిని పట్టుకొని నీరు తాగించి స్థానిక ప్లాంటేషన్ వాచర్ టి.శంకర్ కు సమాచారం ఇచ్చారు. వాచర్ ద్వారా సమాచారం తెలిసిన వెంటనే అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని దుప్పిని గ్రామస్థుల నుంచి స్వాధీనం చేసుకున్నారు.కుక్కల దాడి నుంచి తప్పించుకున్నప్పటికీ గ్రామంలో ఒక చోట ఫెన్సింగ్ తీగల మీద నుంచి దూకి రావడం తో దుప్పికి చిన్న చిన్న గాయాలయ్యాయి. వెంటనే దానిని జైపూర్ మండల కేంద్రం లోని పశువుల ఆసుపత్రికి తీసికెళ్లి ప్రథమ చికిత్స చేయించారు.



ఆ తర్వాత ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్ అటవీ సెక్షన్ అధికారి సి.రేవతి,బీట్ అధికారి సంతోష్, గ్రామస్తుల సమక్షంలో పంచనామా చేసారు. ప్రథమ చికిత్స అనంతరం కోలుకోవడం తో ఆ దుప్పిని జైపూర్ రక్షిత అటవీ ప్రాంతం లో వదిలివేశారు. ఈ సందర్భంగా దుప్పిని రక్షించిన ప్లాంటేషన్ వాచర్ టి.శంకర్ తో పాటు ముదికుంట గ్రామస్తులు నాగపురి రాములు,దాసరి లవన్,సారంపల్లి రాజయ్య,పట్టెం రాజన్న,పట్టెం బన్నీ,పసులోటి రాజ్ కుమార్,పసులోటి సతీష్ పసులోటి అభి లను ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, సెక్షన్ అధికారి సి. రేవతి, బీట్ అధికారి సంతోష్ లు అభినందించారు.

## 1104యూనియన్ చెప్పుకునే గొప్పలు అన్ని తప్పులే

### టీజీ జెన్కో ప్రెసిడెంట్ ఎలకంటి రగోతం

గణపురం,నేటిధాత్రి:



జయశంకర్ భూపాలపల్లిజిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ 1104 యూనియన్ చెప్పుకునే గొప్పలు అన్ని తప్పులే మొన్న జరిగిన కేటిపిపి లోని 1104 యూనియన్ పెట్టిన మీటింగ్ లో టి ఆర్ వి కే ఎస్-58 యూనియన్ నుండి 60 మంది చేరారు అనేది చాలా తప్పుడు సమాచారం మా యూనియన్ నుండి ఒక్కరు కూడా పోలేదు పోయిన వ్యక్తులలో టి ఆర్ వి కె ఎస్ మెంబర్షిప్ తీసుకున్న మనుషులు ఎవరు కూడా లేరు అదేవిధంగా సింగిల్ మాస్టర్ స్కేల్ అనేది మా అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్ ప్రకాష్ నాటి సీఎం డి ప్రభాకర్ రావు గారికి ఈ ప్రతిపాదన పెట్టడం వలన స్పెసిఫిక్ గా టి ఆర్ వి కె ఎస్ ద్వారానే సింగిల్ మాస్టర్ స్కేల్ సాధ్యమైందని సీఎండీ ప్రభాకర్ రావు నాటి పి ఆర్ సి మీటింగ్ లో అందరి ముందు చెప్పడం జరిగింది కాగా టి ఆర్ వి కె ఎస్ సంఘం ఒంటరిగా ఫైట్ చేయగా మిగతా సంఘాలన్నీ టీ జాకు గా ఏర్పడి ఉన్నారు అలాంటప్పుడు మేం చెప్తేనే సాధ్యమైంది అనడం చాలా వింతగా ఉన్నది సంగం కార్మికుల కోసం పనిచేయడం అనేది మంచిదే కానీ చేయని పనులు చెప్పుకోవడం వేరే సంఘం నుండి వారి సంఘంలో చేరినట్లు చెప్పుకోవడం సరైనది కాదు ఇకనుండి అయినా చేసింది చెప్పండి చెప్పింది చేయండి సంఘాలకు మంచిది కార్మికులకు కల్లబొల్లి మాటలు చెప్పి వారి మనోభావాలను దెబ్బతీయకండి ఏ సంఘమైనా సరె కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్ నెరవేరిస్తే మేం కచ్చితంగా సహకరిస్తాం ఎలకంటి రగోత్తం టీజి జెన్కో ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్ -58

# రుణమాఫీ కోసం తీవ్ర కసరత్తు

- ఆదాయం కోసం నానా తంటాలు
- భూముల విలువ పెంపుతో రాబడి

హైదరాబాద్,నేటిధాత్రి:
ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేయాలని భావిస్తున్న తెలంగాణ సర్కారు ఆ దిశగా తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇందుకోసం సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటిరే పలుసమీక్షలు చేసి నిధుల సమీకరణపై దృష్టి సారించారు. ఇప్పటికే అధికారులు బ్యాంకర్లతో మాట్లాడి రెండు లక్షల రూపాయల రుణం తీసుకున్న వారి జాబితాను తెప్పించుకున్నారు. మొత్తం ఎంత మంది ఉన్నారు. రుణమాఫీ చేయాలంటే ఎంత ఖర్చు అవుతుందనే అంచనాల్లో బిజీగా ఉన్నారు. రెండు మూడు రోజుల్లోనే ఈ పక్రియ కొలిక్కిరానుంది. అనంతరం ఆ జాబితాను ముందు ఉంచుకొని అసలు లబ్దిదారుల జాబితను సిద్ధం చేయనున్నారు. 2 లక్షల రుణమాఫీ కోసం విధివిధానాలు ఖరారు చేస్తూనే నిధుల వేట ముమ్మరం చేసింది. అందుబాటులో ఉన్న అన్ని అంశాలను పరిశీలించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు రకరకాల ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. రుణమాఫీ నిజంగా అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటి వరకు రైతు బంధు ఇచ్చినట్టు అన్న వర్గాలు రుణమాఫీ చేయొద్దనే ఆలోచన ఉంది. అందుకే అర్హులను గుర్తించేందుకు చేపట్టాల్సిన వడపోత పక్రియను ఖరారు చేయనుంది. పంట రుణమాఫీ అంశంపై ఈ వారంలోనే కీలకమైన మంత్రివర్గం సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ భేటీలో రుణమాఫీ అర్హతకు సంబంధించిన విధివిధానాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆలోచనతో ఉంది.
ఆ దిశగా ప్రయత్నిస్తున్న అధికారులు అర్హుల జాబితాలో పాస్‌బుక్, రేషన్ కార్డును పరిశీలిస్తున్నారు. ఇవి ఉన్న వాళ్లనే పరిగణలోకి తీసుకొని రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని యోచిస్తున్నారట. గతంలో రైతు బంధు ఉచ్చినట్టు ప్రజాప్రతినిధులు, ఐటీ చెల్లించే ఉద్యోగులకు రుణమాఫీ నుంచి తప్పించాలని చూస్తున్నారు. ఇప్పటికే రైతు బంధు పొందుతున్న వారిలో ఆరు లక్షల మందికి పట్టాదారు పాస్‌పుస్తకాలు లేవు. అలాంటి వారిని తప్పిస్తే రుణగ్రస్తుల సంఖ్య భారీగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు రేషన్ కార్డును కూడా నిబంధనల్లో పడితే ఈ సంఖ్య చాలా వరకు తగ్గుతుందని అంటున్నారు. ఐటీ చెల్లించే వాళ్లు, ప్రజాప్రతినిధులను తప్పిస్తే కూడా రుణమాఫీ లబ్దిదారుల సంఖ్య 40 లక్షలకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఇలా నిజంగా అవసరం ఉన్న వాళ్లకే రుణమాఫీ చేయాలని అలాంటి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వ ఆలోచనగా ఉంది. మరోవైపు చేస్తున్న రుణమాఫీ దశల వారీగా చేస్తారనే ప్రచారం నడుస్తోంది. ఆగస్టు 15 ప్రారంభించే రుణాఫీ పక్రియలో మొదటి దశలో 50 వేలు, రెండో దశలో 75 వేలు, మూడో దశలో లక్ష తర్వాత రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయాలని భావిస్తున్నారు. తెలంగాణలోని దాదాపు 70 శాతం రైతులకు లక్ష లోపే రుణం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ముందుగా వీళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని తర్వాత మిగతా వారికి రుణమాఫీ చేయాలని చూస్తున్నారు. ఆగస్టులో రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం అక్కడకు నెలరోజుల్లో రైతు భరోసా నిధులు విడుదల చేయాలి. వాటితోపటు రైతు బీమా, పంటల బీమాను కూడా చెల్లించాలి. దీంతో ఈ నాలుగు పథకాల



కోసం 50 వేల కోట్లు సమీకరించాలి. ఇది ప్రభుత్వానికి పెద్ద పరీక్షగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వం ఆలోచిస్తున్న రూల్స్ ప్రకారం రుణమాఫీ కోసం 35వేల కోట్లు, రైతు భరోసారుక పదివేల కోట్లకుపైగా బీమా పథకాల కోసం నాలుగు వేల కోట్లు అవసరం అవుతాయి. నాలుగు పథకాల కోసం నిధులు సమీకరణ ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారుతోంది. వివిధ రాష్టాల్లో, కేంద్రం పెట్టిన రూల్స్ ప్రకారం లబ్దిదారుల సంఖ్యను తగ్గించుకోవడం ఒక మార్గమైతే... రైతుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చుకోవడం మరో మార్గం. వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములు తాకట్టుపెట్టి రుణాలు తెచ్చుకోవడంపై కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు సమాచరం. మొత్తంగా ఇచ్చిన హామీ కోసం భూముల ధరుల పెంచబోతున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ల చార్జీలు పెరగనున్నాయి. అలాగే ఆదాయ మార్గాలపై దృష్టి సారించారు. అయితే కిలో రూపాయి లాంటి పథకాల జోలికి మాత్రం వెళ్లడం లేదు.


## భక్త శ్రద్ధలతో బక్రీద్ పండుగ



రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
రామకృష్ణాపూర్ పట్టణంలో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముస్లిం మైనారిటీలు పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మత నాయకులు యాకూబ్ అలీ లు మాట్లాడుతూ....త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనారిటీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు. పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీ ని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ రాజశేఖర్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన బిజీగిరి షరీఫ్ దర్గా





- సర్వమతాల సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి దర్గా
- మత సామరస్యానికి ప్రతీక వైషమ్యాలకు చరమగీతిక... మానవత్వమే మతం
- వేలాదిగా తరలిరానున్న హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి భక్తులు.

**జమ్మికుంట, నేటిధాత్రి:**

జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని ప్రముఖ ముస్లిం పుణ్యక్షేత్రం హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహ్మాతుల్లాహు అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయి. వందల ఏళ్ళ నుండి కులమతాలకతీతంగా సర్వమతాలకు వేదికగా కుల, మత, వర్గ, సామాజిక వైషమ్యాలకు అతీతంగా జరిగే ఉర్సు ఉత్సవాలకు వేదికగా నిలుస్తుంది. బిజిగిర్ షరీఫ్ ఉర్సు ఉత్సవాలు బక్రీద్ పండుగ తేది: 17-06-2024 నుండి 19-06-2024 వరకు కొనసాగే ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి దర్గాను దర్శించుకుంటారు. తమ కష్టాలు తొలగిపోవాలని కోరికలు నెరవేరాలని వేడుకుంటారు. వివిధ జిల్లాల నుండే కాక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుండి కూడా భక్తులు ఉర్సు ఉత్సవాలకు హాజరవుతారు.

## దర్గా ప్రాశస్త్యం:

తెలంగాణాలోనే అత్యంత ప్రముఖ పుణ్యక్షేత్రం బిజిగిరిషరీఫ్ దర్గాను 11వ శతాబ్దంలో నిర్మించినారు. సుమారు 864 సం?రాల సుదీర్ఘ చరిత్ర ఉన్న దర్గాలో హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహ్మాతుల్లాహుఅలైతో పాటు ఆయన సోదరుడైన హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలీ వీరి కుమారులైన హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావళి, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి సమాధులున్నాయి. జమ్మికుంట పట్టణానికి తొమ్మిది కిలోమీటర్లు దూరంలో విశాలమైన గుట్టలు, ప్రకృతి రమణీయత ఆహ్లాదకరమైన వాతావరణానికి అనుసంధానమై చారిత్రక ఆధ్యాత్మిక ప్రాశస్త్యం గల ఈ దర్గా ఉంది.

ఇస్లాంతో పాటు అల్లాహ్ సందేశాన్ని దివ్య ఖురాన్ లోనీ సూక్తులను ప్రజలకు తెలియజేస్తు మధ్యయుగాల కాలంలో అరబ్బు దేశం నుండి వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ మానవత్వమే మతం అని విశ్వమానవ
సమానత్వాన్ని చాటుతు బిజిగిర్ షరీఫ్ చేరుకొని దర్గాను నిర్మించుకున్న హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి తన జీవిత కాలంలో ప్రదర్శించిన మహిమలు, బాధితుల పట్ల చూపిన కరుణ దయ వల్ల ఎందరో ప్రజలు సుఖ శాంతులలో జీవనం గడుపగలినారు. హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా జిల్ హజ్ మాసంలో 10వ తేదీ: 17-06-2024 నుండి మూడు రోజుల
పాటు ఉర్సు ఉత్సవాలు జరుగుతాయి. నిష్టలతో వేడుకునే భక్తుల కోరికలను హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి తీర్చుతారని ప్రసిద్ధి.

## ఉర్సు ఉత్సవాలు:-

ఉర్సు ఉత్సవాల సందర్భంగా 17వతేది సోమవారం బక్రీద్ పండుగ రోజున సాయంత్రం గుసల్ షరీఫ్ కార్యక్రమం నిర్వహిస్తారు. దర్గా ముతావలి మహ్మద్. అక్బర్ అలీ దర్గా కమిటి అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో జరిగే చాదర్ గుల్ కార్యక్రమంలో దర్గా ముజావర్లు హైద్రబాద్ నుండి తెచ్చిన చాదర్లు సోమవారం తేది 17-06-2024 సాయంత్రం ప్రత్యేకంగా దర్గాలోని సమాధులకు అలంకరించనున్నారు. సోమవారం రాత్రి కొత్తగూడెం వాస్తవ్యులైన శ్రీ కీ!!శే.గాజి గోవర్ధన్ గారి మిత్రబృందం సుమారు మూడువేల మంది భక్తులకు అన్నదానం చేయనున్నారు. సోమవారం బక్రీద్ పర్వదినం రాత్రి ముఖ్యఘట్టమైన సంధల్ షరీఫ్ (గ్రంధలేవనం) ను మొళ్ళపల్లె మరియు పెద్ద బిజిగిర్ షరీఫ్ గ్రామాల నుండి ఉత్సాహపూరిత వాతావరణంలో భక్తుల మేళతాళాల మధ్య సంధల్ ను ఉరేగింపుగా దర్గాకు తీసుకొవచ్చి భక్తిశ్రద్ధలతో సమాధులకు అలరింపజేస్తారు. ఉర్సు సందర్భంగా మహ్మద్ ప్రవక్త ఉపదేశాలను అలపిస్తూ ఖవ్వాలి సమ్మేళనాలు జరుపుతారు. ఈ ఖవ్వాలి. కార్యక్రమంలో మహరాష్ట్రలోని లాతుర్ కు చెందిన ప్రముఖ ఖవ్వాలి పార్టీ నాందేడ్ కు చెందిన మహ్మద్ సలీమ్ పాషా బృందం ఖవ్వాలిలు అలపించనున్నారు.

## భక్తుల నమ్మకం-

ప్రజల భక్తి విశ్వాసాలకు చారిత్రాక చిహ్నంగా నిలిచిన ఈ దర్గా పై భక్తులకు ఎనలేని విశ్వాసం ఉంది. దర్గాలో జరిగే ఉర్సు ఉత్సవాలకు హిందు, ముస్లిం, సిక్కు తదితర అన్ని మతాల భక్తులు హాజరవుతుంటారు. దర్గాషరీఫ్ మన దేశంలోని మత సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తోంది. అనేక రుగ్మతలు దీర్ఘకాలిక రోగాలు, మానసిక రోగాలు నయం కావాలని ఇక్కడ వేడుకుంటారు. ఆరోగ్యం కుదటపడిన తర్వాత "కందుర్లు" పేరిట తమ మొక్కులు తీర్చుకొంటారు. కొత్తగూడెంకు చెందిన భక్తుడు కీ!!శే.గాజి గోవర్ధన్ గారి మిత్రబృందం వారు గత 17 సంవత్సరాల నుండి ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్నదానం చేస్తున్నారు.

ఉర్సు ఉత్సవాలకు హాజరుకానున్న ప్రజాప్రతినిధులు...

దర్గా ఉర్సు ఉత్సవాల కార్యక్రమానికి తేదీ 18-06 -2024 మంగళవారం రోజున ఉదయం తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు, హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి గారు,కరీంనగర్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి కనుమల్ల విజయ గారు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ వొడితెల ప్రణవ్ గారు, జమ్మికుంట తహసిల్దార్ విజయ గారు,జమ్మికుంట మండల జడ్పిటిసి శ్రీ శ్రీ రామ్ శ్యామ్ గారు, జమ్మికుంట మండల ఎంపీపీ శ్రీమతి దొడ్డే మమతా గారు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ శ్రీ తక్కళపల్లి రాజేశ్వరరావు గారు, బిజిగిర్ షరీఫ్ గ్రామ కార్యదర్శి రాజేందర్ గారు, బిజిగిర్ షరీఫ్ గ్రామ ఎంపీటీసీ శ్రీ రాచపల్లి రాజయ్య గారు తదితరులు దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించి ఉత్సవాలలో పాల్గొనున్నారు. ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు హుజురాబాద్ ఏసిపి శ్రీ శ్రీనివాస్ జి గారు, జమ్మికుంట సిఐ శ్రీ వరంగంటి రవి గారు, పోలీస్ బందోబస్త నిర్వహించనున్నారు.

## ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు:-

దర్గా ఉర్సు ఉత్సవాలు జరుపుటకు దర్గా ముతవల్లి కమిటీ దర్గాను, మినార్లు, చారిత్రాత్మక కట్టడాలకు రంగులు వేయించారు. దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు త్రాగునీరు, వైద్యం, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సౌకర్యం, జనరేటర్,వసతి, బస్సు సౌకర్యం విస్తృతంగా ఏర్పాట్లను చేస్తున్నట్టు దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా ముతవల్లి కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్బీదర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, షా హుస్సేన్ సభ్యులు అహ్మద్,లతీఫ్ హుస్సేన్, ఆజమ్,జలీల్,తాజ్ తదితరులు పాల్గొన్నారు

# సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామా యోగ

▶▶ పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ మేగా ర్యాలీ




**ఖమ్మం, నేటిధాత్రి:**

నేటి ఆధునిక జీవన విధానానికి అలవాటు పడిన ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని. వీటన్నిటికీ సంపూర్ణ పరిష్కారమే యోగా అని వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు యోగా చేయాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, కార్యదర్శి కొండమీద వెంకట్, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు, పాదం యోగా నిపుణులు సంధ్యా తెలిపారు. ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ లో 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా వాకర్స్ అస్సోసియేషన్ మరియు పాదం యోగ ఆర్గ నైజేషన్ ఏర్పాటు చేసిన ఉచిత యోగ శిక్షణా నేపధ్యంలో ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించేందుకు పెవిలియన్ గ్రౌండ్ నుండి పాత బస్టాండ్ వరకు పెద్ద సంఖ్యలో నడక సాదకులు మరియు కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులతో కలిసి మేగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ. అంతర్జాతీయ యోగ దినోత్సవముహాప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపుకుంటారని తెలిపారు.హా2014 సెప్టెంబరు 27న భారత ప్రధానిహానరేంద్ర వోడి హా ఐక్యరాజ్యసమితిహానర్వసభ్య సమావేశంలోహాఅంతర్జాతీయ యోగా దినోత్సవంహాప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట కోసం ప్రతిపాదన చేశారని. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారని భద్రతా కమిషన్లో శాశ్వత సభ్యులుగాఉన్నహాఅమెరికా,ఇంగ్లాండ్,చైనా,ఫ్రాన్స్హా,హారష్యాహావంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడిందన్నారు. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం జూన్ 21హా ఉత్తరార్ధగోళంలోహాఅత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుందని. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవా లని ఐక్యరాజ్యసమితి భారత ప్రధానికి సూచనల చేసిందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవం 2015 జూన్ 21న నిర్వహించిందన్నారు. భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీహాన్యూఢిల్లీలోనిహారాజ్పథ్లో నిర్వహించారు. ఆ వేడుకలకు చాలా దేశాలకు చెందిన నేతలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారని. 84 దేశాల నుంచి వచ్చిన నేతలతో పాటు మొత్తం 35,985 మంది యోగా చేసి రెండుహాగిన్నిస్హారికార్డులను నెలకొల్పారని కొనియాడారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం భారతదేశంలోని, ప్రపంచంలోని నగరాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పాదం యోగ నిపుణులు శోభాదేవి, మమత, అర్వపల్లి నిరంజన్, దామోదర్ రెడ్డి, నర్సింహారావు,రామనాదం, వెంకట్ బాబు, శౌంటీ వెంకట్,అంబాళ్ళ వెంకటేశ్వర్లు,శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, శ్రీకాంత్, రమేష్,మంగ,పద్మ, తోటపల్లి కాశ్వీ, తెలంగాణ పోలీస్ ట్రైనర్ యం.బాబు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గుండా తిరుపతయ్య గారి సంతాప సభ

- జమ్మికుంట ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు



**జమ్మికుంట, నేటిధాత్రి:**

జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, నిరంతరం సమాజం కోసం పరితపించే వ్యక్తి, హిందూ ధర్మస్థాపనకై విశ్వహిందూ పరిషత్ లో పనిచేసిన వ్యక్తి, సమాజంలో ఏ వ్యక్తిని కూడా కించపరచకుండా వ్యవహరించినటువంటి వ్యక్తి శ్రీ క్రీ, శేషులు గుండా తిరుపతయ్య గారి సంతన సభ నిర్వహించుకోవడం చాలా బాధగా ఉందని ఆర్ఎస్ఎస్ విభాగ కార్యవాహ శ్రీ మల్లుజుల కిషన్ రావు, శ్రీ సరస్వతీ శిశు మందిర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూజారి సాంబయ్య గారు అన్నారు. ఈ కార్యక్రమాన్ని గుండా తిరుపతి గారి గృహం నందు ఆర్యవైశ్య సంఘం కమిటీ మరియు సనంద ఫౌండేషన్ మరియు సంఘ పరవార క్షేత్రం ఆధ్వర్యంలో కళాకారులచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు చందా రాజు, నరసయ్య, ఒల్లాల బాబు శెట్టి, ముక్క జితేందర్ గుప్తా, గరేపల్లి రాజమౌళి, బచ్చు వీరలింగం, పరివార క్షేత్ర కార్యకర్తలు జడ్పీ చైర్మన్ కనుమల విజయ,తేల రాజమౌళి, పుల్లనేని సుధాకర్ రావు, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, టంగుటూరి రాజకుమార్, సంపెల్లి సంపత్ రావు, చిదురాల శ్రీనివాస్, సందిరి సారంగపాణి, మంతెన శ్రీమన్నారాయణ, బుర్ర శివయ్య, భీష్మ చారి, నరహరి మరియు వందల మంది పాల్గొని ఘన నివాళులర్పించారు.

# కళాకారులను సన్మానించిన కేపి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్పల్లి, నేటిధాత్రి:**

తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ లిమిటెడ్ వారి సౌజన్యంతో కూకట్ పల్లి రామాలయం దగ్గర భారత్ వికాస్ పరిషత్ ట్రస్ట్ వేదిక నందు ఆదివారం సాయంత్రం లిశ్రీకృష్ణరాయబారం పద్య నాటకం నిర్వహించారు. ఈ కార్యక్రమ ము యొక్క నిర్వాహకులు తోట సత్య నారాయణ,శ్యామ్,పట్టేల మురలీధ ర్,కోడిదలశివకుమార్ ము ఖ్యఅతి థిగా శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ని ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ పద్య నాటకాలు నాటికలు పు రాతన కళలని వీక్షించుతున్న సమయం లో తన చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చా యని, ఇటువంటి నాటకంలు నాటికలు అంటే చాలా ఇష్టమని, ఎల్లప్పుడూ కళాకారులను ప్రోత్స హిస్తానని,అదేవి ధంగా కళాకారులను ప్రజలందరు,కేంద్ర ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకొని ప్రోత్సహించాలని అన్నా రు. అనంతరం కళాకారులను శాలు వాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో కూకట్పల్లి జనసేన పార్టీ నాయకు లు కొల్లా శంకర్,కలిగినిడి ప్రసాద్,వాసు దేవరావు,అడబాల షణ్ముఖ,మోహన్ , రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలికి బాల్య మిత్రుల ఆపన్న హస్తం


**లింగాల ఘనపూర్ (జనగామ ), నేటిధాత్రి:**

లింగాల గణపురం మండలం నవాబుపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న 2004-05 బ్యాచ్ లో రిజ్వాన అనే స్నేహితురాలికి క్యాన్సర్ రావడంతో పూర్వ విద్యార్థులందరూ కలిసి మన స్నేహితురాలికి ఎలాగైనా సహాయం చేయాలని అనుకుని అందరూ కలిసి 34 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. స్నేహితురాలికి చేతనందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాల్య సతీష్ చిటుకల అశోక్, పిల్లి భరత్, పెండ్లి అశోక్,గైని సంపత్,బోట్ల శారద బండ శీను, గండి ప్రవీణ్, చిలుక నరేష్, బేతి భాస్కర్ మిగతా విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుక

▶▶ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు



**భద్రాచలం, నేటిధాత్రి:**

బక్రీద్ పండుగను పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో ఉన్న ఈద్గాలో వేలాది మంది ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ నమాజ్ ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ... త్యాగం, స్నేహం, పవిత్రత, దయ గుణానికి ప్రతీకగా నిలిచిన పవిత్రమైన రోజు బక్రీద్ అన్నారు. ఇబ్రహీం సలాం వృద్ధాప్యంలో లేక లేక ఒక పుత్రుడు జన్మిస్తే ఆ పుత్రుడునీ కుర్బాని చేయాలని అల్లా ఆదేశిస్తే ఆయన వెంటనే అల్లా ఆజ్ఞని పాటిస్తూ కుమారునికి కుర్బానీయటానికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అలాంటి త్యాగానికి ఒడిగట్టిన ఇబ్రహీం సలాం దానికి ప్రత్యేకగానే ముస్లిం సోదరులందరూ కూడా బక్రీద్ రోజు పొట్టేలు గాని, మేకపోతు గాని కుర్బానీ చేసి మూడు భాగాలు చేసి ఒక భాగము పేదవారికి, ఒక భాగం బంధువులకి, మరొక భాగము కుర్బానీ ఇచ్చినారు ఉంచుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో హిందూ, ముస్లిం భాయ్ బాబుగా ఉండాలని, ఎలాంటి హింసలకి తావు రాకూడదని ఖురాన్ లో గాంధీ మార్గమే రాసి ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు షఫీ, అబ్దుల్లా, మునాఫ్, షేక్ అజీమ్, సర్ఫరాజ్, అలీ భాష, అక్బర్, సిందా, షరీఫ్, అలీమ్ ఖాన్, సలీం రహీం, నవాబ్,రఫీ తదితరులు పాల్గొన్నారు

# నూకల నరేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మరిపెడ ప్రెస్ క్లబ్



**మరిపెడ, నేటిధాత్రి:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలోని పురుషోత్తమాయగూడెంలో నరేష్ రెడ్డి అభిమానులు,పార్టీ కార్యకర్తలు నిర్వహించగా మండల ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరై,శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పర్వతం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి మారం అనంత రాములు, ఎలక్ట్రానిక్ మీడియా డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గండి విష్ణు, సీనియర్ రిపోర్టర్ దాసరోజు బాలకృష్ణ,గండి నాగరాజు,కారంపూడి వెంకటేశ్వర్లు,దేవరశెట్టి శ్రీశైలం,గంధసిరి ఉప్పలయ్య,ప్రవీణ్,రాంపల్లి కపిల్ గౌడ్,చింత వెంకన్న,సురేష్,రమేష్ , బాశిపంగు సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# చిన్న షిరిడీలో ఘనంగా 13వ వార్షికోత్సవం

- అంగరంగ వైభవంగా సాయిబాబా దేవాలయంలో 13వ వార్షికోత్సవ వేడుకలు
- గౌరీభట్ల శంకర్ శర్మ సిద్ధాంతి, అనిల్ శర్మ సిద్ధాంతి



**చేర్యాల, నేటిధాత్రి:**

చేర్యాల మండల పరిధిలోని చిన్న షిరిడీగా పిలువబడే పోతిరెడ్డిపల్లి గ్రామంలో 13వ సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా, కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు గౌరీభట్ల శంకర్ శర్మ సిద్ధాంతి, అనిల్ శర్మ సిద్ధాంతి గార్లు తెలిపారు ఈ సందర్భంగా గౌరీభట్ల శంకర్ శర్మ మాట్లాడుతూ సాయిబాబా ఆలయంలో 13వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయమే సుప్రభాత సేవ, స్వామివారికి అలంకరణ, అభిషేకం, హారతి, స్వామివారికి మహా నివేదన, మంత్రపుష్పములు తదితర కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు విట్టలయ్య, కత్తుల మాధవరెడ్డి, బట్టు మోహన్ రెడ్డి, కత్తుల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్ కు సీఎం రేవంత్ ప్రశంసలు



**జైపూర్, నేటిధాత్రి:** హైదరాబాద్ రాజేంద్రనగర్ లో ఆదివారం యూపీఎస్సీ ప్రిలిమ్స్ రాయాల్సిన ఓ యువతిని సమయానికి పరీక్షా కేంద్రానికి చేర్చిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేశ్ ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. 'వాహనాల నియంత్రణ మాత్రమే తన డ్యూటీ అనుకోకుండా సాటి మనిషికి సాయం చేయడం బాధ్యత అని భావించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్ కు నా అభినందనలు' అని పోస్ట్ చేశారు. ఆ యువతి యూపీఎస్సీలో విజయం సాధించాలని సీఎం కోరుకున్నారు.

# గౌరిశెట్టి కనకలక్ష్మీకి ఘన నివాళులు

- ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న జర్నలిస్ట్ యూనియన్ సంఘం నాయకులు

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమేట్ల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సంతోష్ నానమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా ఆమె దశదినకర్మను సోమవారం కుటుంబ సభ్యులు వారి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్, ప్రెస్ క్లబ్ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి మంగళపల్లి శ్రీనివాస్ లు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



# ఉమ్మడి మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

- ఈద్గాల వద్ద ముస్లిం సోదరులకు పలువురి శుభాకాంక్షలు.
- అల్లాహు అక్బర్, వలిల్లాహిల్ హంద్, తో మారుమోగిన ఈద్గా లు.
- ప్రార్థన స్థలాల వద్ద ప్రత్యేక బందువస్తు.



**మహాదేవపూర్, నేటిధాత్రి:** ఉమ్మడి మండలంలో బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం, ఈద్గా ల వద్ద ఈ దుల్ అజ్ హా, వేడుకలను చేపట్టి శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. సోమవారం రోజు ఈదుల్ అజా బక్రీద్ సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గా జామి మజీద్ మదిని ఈద్గా, ల వద్ద బక్రీద్ ప్రత్యేక ఖుద్బ ను మత గురువులు పటించారు,బక్రీద్ యొక్క ప్రత్యేకత ప్రవక్త ఇబ్రహీం, అల్లా యొక్క ఆదేశా పాలన, తన సంతానాన్ని అల్లాహ్ కొరకు త్యాగం చేయడానికి ఆచరిస్తూ, పవిత్ర బక్రీద్ తోపాటు హజ్ యాత్ర పూర్తి కావడం జరుగుతుంది. మండలంలోని కాలేశ్వరం, పంకెన గ్రామాల్లోని ఈద్గా లో బక్రీద్ ప్రత్యేక ఖుద్బ ను పాటించడం జరిగింది. అనంతరం ఈదుల్ అజ్హా, నమాజ్ ను చదవడం జరిగింది. అనంతరం మండలంలో ముస్లింలు కుర్బానీ కార్యక్రమంలో నిమగ్నం అయ్యారు. బక్రీద్ ప్రత్యేక ఖుద్బ అనంతరం అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహ్, వల్ల హు అక్బర్, అల్లాహు అక్బర్, వలిల్లా హిల్ హంద్, ఆయత్ ను ఈద్గాల్లో అందరూ కలిసి పట్టించడం తో ఈద్గాలు మారుమోగాయి. బక్రీద్ పండుగ కార్యక్రమాలు బుధవారం నాటికి కొనసాగనున్నాయి. పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా పలు రాజకీయ నాయకులు ఈద్గాల వద్దకు చేరి ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈద్గాల వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ లు ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.

# బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింల కు శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి నిరంజన్



**వనపర్తి, నేటిధాత్రి:** బక్రీద్ పండుగ రోజున ముస్లిం ల కు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి,కరుణకు,భక్తికి,విశ్వాసానికి ప్రతీక అని అన్నారు మహ్మద్ ప్రవక్త త్యాగాన్ని స్మరించుకుంటూ త్యాగం, కరుణ ఐక్యత అలవర్చుకోవాలని కోరారు ముస్లింల కు శుభాకాంక్షలు తెలి పి న వారి లో మున్సిపల్ మా జీ చైర్మన్ గట్టు యాదవ్, వాకి టి.శ్రీధర్, పలస రమేష్ గౌడ్, మీడియా సెల్ ఇంచార్జ్ నందిమల్ల. అశోక్,గంధం.పరంజ్యోతి, జాత్రు నాయక్, వేణుగోపా ల్,సర్యావంశం. గిరి, నీలస్వామి, యుగంధర్ రెడ్డి,చిట్యాల.రాము,తోట.శ్రీను ఉన్నారు.

# మన గ్రోమోర్ సెంటర్ ప్రారంభోత్సవం



**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:** కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి మన గ్రోమోర్ సెంటర్ జెడ్పిహెచ్ ఎస్ స్కూల్ ఎదురుగా ప్రారంభత్సవం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏడిఏ తాతారావు, ఏఓ వెంకటరమణ, కొరోమాండల్ కంపెనీ ప్రతినిధులు ఏజిఎం శ్రీనివాసు రెడ్డి,ఏరియా మేనేజర్ క్రిష్ణయ్య, తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతా రావు మాట్లడుతు మన గ్రోమోర్ సేవల గురించి రైతులకు ఖరీఫ్ గురించి చూచనలు తెలిపారు. కొరోమాండల్ కంపెనీ ఏజిఎం శ్రీనివాస్ రెడ్డి మన గ్రోమోర్ సెంటరీలో సరసమైన ధరలకు నాక్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, తదితర ధరలకు లభించునని కంప్యూటర్ బిల్ ద్వారా అమ్మకం జరుగుతుంది అని తెలియచేశారు. అంతే కాకుండా మన గ్రామార్ సెంటర్ వారు భూ సారా విశేషాలు వ్యవసాయ సలహాలు మరియు సేవలు గురించి సవివరంగా రైతులకు తేలియచేయడం జరుగుతుందన్నారు.

# ఇటుక బట్టీలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ లేదు

- కార్మికులను హింసిస్తున్న ఇటుక బట్టీల యాజమాన్యాలు
- గర్భిణీ స్త్రీలతో వెట్టి చాకిరి చేస్తున్న ఇటుక బట్టి యజమానులు
- ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కమిటీ సభ్యులు పసుల వినయ్ కుమార్





**భూపాలపల్లి, నేటిధాత్రి:** రేగొండ మండల కేంద్రంలో ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులను వివిధ రాష్ట్రాల నుంచి కార్మికులను తెచ్చుకొని ఇటుక బట్టీల యాజమాన్యాలు శ్రమదోపిడికి గురి చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కార్మికులను అడ్డగోలుగా పనిలో పెట్టుకొని చిత్ర హింసలకు గురి చేస్తున్నారు పనిచేయకపోతే రూముల్లో బంధించి చిత్రహింసలు పెడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోక పోవడం రేగొండ మండలంలో చెన్న పూర్ గ్రామ శివారు ప్రాంతం లోని ఇటుక బట్టీలు నడిపిస్తున్న యాజమాన్యాలు కార్మికులకు రక్షణ కల్పించకపోవడం ఎలా.? కార్మికులను అనేక రాష్ట్రాల నుంచి ఇక్కడ తెచ్చుకొని పని చేయించుకుంటూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా అడ్డుగోలుగా కార్మికులను పని చేయించుకుంటూ వారి శ్రమ దోపిడీకి గురి చేస్తున్న ఇటుకబట్టిల యాజమాన్యాలపై చర్య తీసుకోవాలని అన్నారు. కార్మికులను 18 గంటలు పని చేపించుకుంటూ వారికి కనీస వేతనం అమలు చేయకపోవడం చాలా దారుణమని అన్నారు. పనిచేయకపోతే నలుగురు కార్మికులను హింసలు పెట్టి కార్మికులు పనులు చేయించుకుంటున్నారు. ఇంత జరుగుతున్న ఇటుక బట్టీల యాజమాన్యాలపై చర్య తీసుకోకపోవడం చాలా దారుణం . జిల్లా అధికారులు వెంటనే ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించి యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కమిటీ సభ్యులు పసుల వినయ్ కుమార్ డిమాండ్ చేశారు చిన్న చిన్న పిల్లలతో పనిచేస్తున్న వారికి రక్షణగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. అనేక రోజుల నుండి పనులు చేస్తున్న కనీస నివాసం కల్పించక పోవడం స్నానం చేసేందుకు బాత్రూములు లేకపోవడం ఇటుక పై ఇటుక పేర్చి చిన్న గృహంలో పై కప్పు తాటి కమ్మలతో పేర్చిన గృహంలో ఉంచుతూ వారిని హీనంగా చూస్తున్నారు .వారికి సంబంధించిన అవసరాలు తీర్చే రక్షణ యజమానులు కానీ విద్య వైద్యం లాంటి అవసరాలు తీర్చాలి .కని అవేమీ పట్టించుకోకుండా కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా కార్మిక వ్యవస్థ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది పరకాల భూపాల్ పల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఇటుక బట్టిలో పని చేస్తున్న కార్మికులు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు జిల్లా అధికారులు ఇటుక బట్టీల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు పెట్టి కార్మికులకు రక్షణ కల్పించాలనిప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమిద్దాం

- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ
- గుండాల ఎంపీపీ ముక్తి సత్యం



**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా),నేటిధాత్రి :** ప్రజల సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటాల ద్వారానే పరిష్కరించుకోగలుగుతామని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గుండాల ఎంపీపీ ముక్తి సత్యం అన్నారు. సోమవారం మండలంలో కోడవటంచ గ్రామంలో జరిగిన విలేకర్ల సమావేశంలో తను మాట్లాడుతూ కొడవటంచ, పాలగూడెం, నాగారం గ్రామాల ప్రజలు వర్ష కాలంవస్తే దిన దిన గండంగా గడిపే పరిస్థితి వచ్చిందని కిన్నెరసాని (ఏడు మలకల వాగు)పై ఉన్న లో లెవెల్ వంతెనపై ఐ లెవెల్ వంతెన ఏర్పాటు చేయాలని ఏడు మెలకల చెక్ డ్యాం పై వేసిన ఇసుక మేటలు తొలగించాలని,కొడవటంచ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్,జిసిసి ద్వారా రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై గత ఐదు సంవత్సరాలలో మండల, జిల్లాఅధికారుల దృష్టికి అనేక దఫాలుగా తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పర్శక రవి,వజ్జ ఎర్రయ్య,కల్తీ రామ్మూర్తి, వజ్జ మంగయ్య, ఈసం యానయ్య, ఈసం మల్లయ్య,ఈసం కృష్ణ, ఈసం రమేష్, ఈసం రామచంద్రు, చీమల వసంతరావు, ఈసం గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి బాంబులగడ్డ(సీఆర్ నగర్) ఈద్గా ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ వేడుకలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతీ ఒక్కరూ నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందన్నారు. మనకు ఉన్న దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని సూచించారు. అనంతరం పలువురు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే జీఎస్సార్ ను ఆలింగనం చేసుకున్నారు. అనంతరం భూపాలపల్లి టౌన్ లో ఎమ్మెల్యే జీఎస్సార్ స్వయంగా పలువురు ముస్లిం సోదరుల ఇళ్లకు వెళ్లి షీర్ ఖుర్మా(సేమియాలు) రుచి చూసి, బాగుందని కితాబిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి.
- స్టేషన్ ఘనాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా.



**రఘునాథపల్లి( జనగామ), నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎవ్వరికీ ఏ ఆపద వచ్చిన తనను కలవచ్చు అని పిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సింగపురం ఇందిరా అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ప్రైవేటు హొటల్ ప్రారంభించారు. అనంతరం బక్రీద్ సందర్భంగా మహమ్మద్ రషీద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విందులో ఆమె పాల్గొన్నారు. రషీద్ గృహంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తుందని కాంగ్రెస్ అధికారంలో రాగానే ప్రతి లబ్ధిదారునికి అభివృద్ధి అందేల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తున్నారని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎంపీ కడియం కవ్యతో ఎప్పటికప్పుడు మాట్లాడి అభివృద్ధి కోసం చర్చిస్తున్నామని ఆమె తెలిపారు. త్వరలోనే పనిచేసే ప్రతి నాయకునికి కార్యకర్తకు నామినేటెడ్ పదవులు వస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లింగాల జగదీశ్ చంద్ర రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె రమేష్ పటేల్, ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్,జిల్లా నాయకులు గాదే మహేందర్ రెడ్డి, నీలం యువరాజ్,కడారి రవి,మంచాల ఎల్లయ్య,కట్ట మనోజ్ రెడ్డి,లింగాల ఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరు శివకుమార్, వెంకటేశ్వర్ రెడ్డి,శిరీష్ రెడ్డి, కొమురెల్లి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్ ఎమ్మెల్యే



**జమ్మికుంట, నేటిధాత్రి:** హుజురాబాద్ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లాలో హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలానికి 9 కిలోమీటర్ల దూరంలో బిజిగిరి షరీఫ్ గ్రామంలో హజ్రత్ సయ్యద్ ఇంకు షావలి దర్గా లో ఈరోజు హుజురాబాద్ నియోజక వర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బిజిగిరి షరీఫ్ కు వచ్చే ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఈ బిజిగిరి షరీఫ్ దర్గాకు ప్రత్యేకమైనటు వంటి గుర్తింపు ఉంది ఇక్కడికి మహారాష్ట్ర తెలంగాణ ఆంధ్రప్రదేశ్ నుండి కూడా భక్తులు వస్తారు ఇక్కడ కులమతాలకు అతీతంగా సోదరా భావంతో దేవుడు ఒక్కడే అనే భావనతో ఇక్కడ పూజలు జరుగుతాయి అలాగే కుల మత పెద్దలు అదే భావనతో స్వాగతిస్తారు అల్లా యొక్క అనుగ్రహం మీకు కలగాలని సుఖశాంతులతో మీరు ఉండాలని ప్రార్థిస్తున్నాను ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు. జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ కొనగంటి సంపత్తి కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ గాజుల భాస్కర్ టిఆర్ఎస్ నాయకులు ముస్లిం పెద్దలు దర్గా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు



# త్యాగానికి ప్రతీక బక్రీద్



**కొత్తగూడ, నేటిధాత్రి:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లో మజీద్ కమిటీ అధ్యక్షులు అజ్మీర్ ఆధ్వర్యంలో ఘనంగా బక్రీద్ వేడుకలు వేడుకను శాంతి యుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందో బస్తూ ఏర్పాటు త్యాగానికి ప్రతీకగా నిలిచే పండుగ బక్రీద్ అని ఎస్సై దిలీప్ అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినం సందర్బంగా మజీద్ కమిటీ అధ్యక్షులు అజ్మీర్ ఆధ్వర్యంలో బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వాహించారు ఈ వేడుకలో ఎస్సై దిలీప్ ముఖ్య అతిగా పాల్గొని ఎస్సై దిలీప్ మాట్లాడుతూ...ముందుగా ముస్లీమ్ సోదరులందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెల్పి భక్తిభావం,విశ్వాసం,కరుణ,ఐక్యతకు సంకేతం అని ప్రతి ఒక్కరూ సన్మార్గం లో జీవించాలనే సందేశాన్ని బక్రీద్ చాటుతుందన్నారు. రాగద్వేషాలకు అతీతంగా అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎప్పుడూ ఉండాలని అన్ని గుణాల కంటే దానగుణమే ఉత్తమమన్నది పండుగ సారాంశం అంటూ పవిత్రమైన రంజాన్ తరువాత రెండో అతిపెద్ద పండుగ బక్రీద్ అని పేర్కొన్నారు. ఈ వేడుకను శాంతి యుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందో బస్తూ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యాకుబ్ పాషా, అక్రమ్,పాషా,గౌస్,ఖాజా, దస్తగిరి,రాజ్జఫ్, సల్మాన్,సద్దాం, ఇమ్రాన్,అన్వర్, మహబూబ్ అలీ, సయ్యద్, తదితరులు పాల్గొన్నారు

# హుజురాబాద్ కి వన్నెతెచ్చిన తపస్వి డాన్స్

♦ అక్కాచెల్లెళ్లకు ఏ అవసరం ఉన్న నేనున్నా





**హుజురాబాద్, నేటిధాత్రి:**

హుజురాబాద్: ఒక వెయ్యి ఎనిమిది మంది మహిళలచే గోవింద నామాలతో కోలాట మహా బృంద నృత్యం ద్వారా హుజురాబాద్ లోని తపస్వి డాన్స్ అకాడమీ ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, సహస్ర మహోత్సవ సామ్రాట్ శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వారి గ్లోబల్ డివోషనల్ రికార్డ్స్ ను సాధించి హుజురాబాద్ కు వన్నె తీసుకువచ్చారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం హుజురాబాద్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మొట్టమొదటిసారిగా ప్రపంచ స్థాయి రికార్డు నెలకొల్పడం ఎంతో శుభ పరిణామని ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించిన నృత్య దర్శకురాలు శ్రీమతి డా. చిలమకూరి శ్వేతా (సీతారత్నం) ఎంతో ప్రశంసనీయురాలని కొనియాడారు. ప్రభుత్వాలు ఏవైనా కళాకారుల అభివృద్ధి కోసం తన వంతు బాధ్యతతో కృషి చేస్తానని కళాకారులకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని అనేక జిల్లాల నుండి హుజురాబాద్ కు విచ్చేసిన కళాకారులు అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని అక్కచెల్లెళ్లకు ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఏవైతే హామీలు ఇచ్చాను వాటిని నెరవేర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఏ మహిళకు ఆపద వచ్చిన తనకు ఫోన్ చేస్తే తనవంతు సహాయ సహకారాలు తప్పక అందిస్తానని హామీ ఇచ్చారు. బృందాలను తీసుకువచ్చిన మహిళలకు లక్కీ డ్రా ద్వారా వెండి కాయిన్స్ డ్రా చేస అందజేశారు . ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, హుజురాబాద్ లోని ప్రముఖులు, డాన్స్ అకాడమీ నిరాకరాలు శ్వేతరత్నం, పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన కళాకారులు, కళాభిమానులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

# ఒగ్గు కథ ద్వారా బడిబాట ప్రచారం



➢ఒగ్గు కథ కళాకారులు ఇన్సర్ట్ లో ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్

**నడికూడ, నేటిధాత్రి:**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు అర్థమయ్యే రీతిలో నడికూడ మండల పరిధిలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఒగ్గు కథ ద్వారా ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ, ఒగ్గు కథ చెప్పించడం జరిగింది ఇప్పుడు ఆ కథ ఉపాధ్యాయ గ్రూపులలో వైరల్ అవుతూ,ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, రెండు జతల యూనిఫాం పంపిణీ,మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు గుడ్లు,వారానికి ఒకసారి వెజ్ బిర్యానీ,అహ్లాదకరమైన తరగతి గదులు,విశాలమైన ఆట స్థలం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులచే విద్యాబోధన ఆంగ్ల మధ్యమంలో జరుగుతుందని వారి యొక్క పాట రూపంలో సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా కథ చెప్పడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తెలిపారు. ఒగ్గు కథ బడిబాట ప్రచారాన్ని,వినూత్న రీతులలో వివిధ పద్ధతుల్లో ప్రచారం చేస్తున్న బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థులు నమోదు చేసే కార్యక్రమాన్ని చేపట్టిన అచ్చ సుదర్శన్ ను పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు,హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరి,వరంగల్ జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గఫార్, పరకాల మండల శాఖ అధ్యక్షులు మొడెం రాజేందర్ బాబు,ప్రధాన కార్యదర్శి గోల్ల రాజ్ కుమార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ అచ్చ సుదర్శన్ ను అభినందించారు.

# రాష్ట్రంలో గంజా,మత్తు మాఫియాలను ఉక్కు పాదంతో అణిచివేస్తాం

♦ బాలిక కుటుంబానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది

♦ బాలిక మృతికి కారకులను కఠినంగా శిక్షిస్తాం

♦ బాధిత బాలిక కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, మరియు ఎంపీ బలరాం బలరాం,ఎంఎల్ఏ రామచంద్రు నాయక్



**మరిపెడ, నేటిధాత్రి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లక్ష్మ తండా కు చెందిన బాధిత బాలిక కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ బాలిక కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామి ఇచ్చారు,రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు, రాష్ట్రంలో గంజా,మత్తు మాఫియాలను ఉక్కు పాదంతో అణిచి వేస్తున్నామని అన్నారు, రాష్ట్రంలో ఆగాయి త్యాలు జరగకుండా వాటి మూలాలపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్ కిరీటి ఆత్మకు శాంతి చేకూరాలి



**జైపూర్, నేటిధాత్రి:**

ఇటీవల మరణించిన జైపూర్ సింగరేణి థర్మల్ ప్లాంట్ ఇంజనీర్ బి. కిరీటి ఆత్మ శాంతి చేకూర్చాలని ఆకాంక్షిస్తూ ఎస్ టి పి పి టర్బైన్ మెయింటెనెన్స్ డిపార్ట్మెంట్ లో ఉన్న అధికారులు ఏం. గోపాల్ రావు డీజీఎం, డి. పంతుల నాయక్ డీజిఎం, పి. సురేష్ సేఫ్టీ, కె. ప్రసాద్ ఏం. రాకేష్, మహేష్ మరియు కార్మికులు, ఉద్యోగులు భీమారంలోనీ పేరల్స్ ఆఫ్ ఇండియా అనాథ ఆశ్రమంలో ఉన్న పిల్లలకు చదువుకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, ఎగ్జామ్ ప్యాడ్స్ మొదలగునవి అందజేశారు.తదుపరి పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేశారు. స్నేహశీలి, మంచి మిత్రుడు అయినటువంటి కిరీటి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

# బక్రీద్ పండగ ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు



**నిజాంపేట, నేటిధాత్రి:**

త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం రోజున ముస్లిం సోదరులు ఈద్గాల వద్దకు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ జనాబ్ అన్వర్ సాబ్ మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఈ పండుగ జరుపుకుంటామని ఈ పండుగ సమయంలోనే ముస్లింలు పవిత్రమైన మక్కా యాత్రకు వెళ్ళడం సంప్రదాయంగా భావిస్తా రన్నారు. ముఖ్యంగా భక్తి భావానికి, విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు సంకేత మని అన్నారు. ఈ బక్రీద్ పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు ఖుర్బానీ ఇవ్వడం, ఖుర్బానీ ఇచ్చిన మాంసాన్ని మూడు భాగాలుగా చేసి, ఒక భాగాన్ని బంధువులకు, స్నేహితులకు, రెండవ భాగాన్ని పేదల కోసం ఇవ్వడం, మూడవ భాగం కుటుంబం కోసం ఉంచుకోవడం జరుగుతుందని తెలిపారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు యండి అగ్గర్, మైనొద్దీన్, బాబు మియ, అబ్దుల్ అజీజ్, అబ్దుల్, పాషా, అబ్దుల్ రబ్, గౌస్ పాషా, తల్హా, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 2లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలి



**చిట్యాల, నేటిధాత్రి:**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు చిట్యాల మండలం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతులకు కూలికి వచ్చిన వారికి కూడా కూలి డబ్బులు ఇవ్వలేక అల్లాడిపోతున్నారు, రైతులకు ఇచ్చిన హామీలు చేయడంలో మాత్రం ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుందని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రైతులకు క్రాప్ లోను ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

# హిందువులపై అక్రమ కేసులు పెట్టడం దురదృష్టకరం

▶▶ మండల బిజెపి అధ్యక్షుడు చంద్రశేఖర్



**నిజాంపేట, నేటిధాత్రి:** గోవుల రక్షణకు చేసిన ప్రయత్నంలో హిందువులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం దురదృష్టకరమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మండల బిజెపి అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రోజున అరెస్టుకు నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో వ్యాపార వాణిజ్య సంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ ఘటన జరిగిన తీరుపట్ల పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఘటనకు కారణమైన వారిని వదిలేసి ఫిర్యాదు చేసిన గో సంరక్షణకులను అదుపులోకి తీసుకొని జైలుకు పంపడం ఎంతవరకు సమంజ సమన్నారు. అనంతరం బందుకు సంహరించిన వ్యాపారస్తులకు ధన్యవాదములు చెప్పారు. హిందువులు పూజించే గోమాత ను వదించకుండా ప్రతి ఒక్కరు గోవద నిషేదించాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల రమేష్, నరేష్ మహంకాళి, అముధ రాజు, సిద్దరాం రెడ్డి, పంజా బాబు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

**శాయంపేట, నేటిధాత్రి:**



హనుమకొండ జిల్లాశాయంపేట మండలం కేంద్రానికి చెందిన బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పొడిశెట్టి గణేష్ తల్లి కీ. శే. రాజేశ్వరి 80 సంవత్సరాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు బి ఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గంట శ్యాంసుందర్ రెడ్డి దుంపల మహేందర్ రెడ్డి అడుప ప్రభాకర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భాధిత కుటుంబానికి బియ్యం వితరణ

▶▶ పరకాల 9వ వార్డు కౌన్సిలర్ పూర్ణచారి



**పరకాల, నేటిధాత్రి:**

గత కొద్ది రోజుల క్రితం పరకాల రూరల్ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని ఎస్సి కులానికి చెందినటువంటి నిరుపేద కుటుంబానికి చెందిన, మంగళపల్లి మహేష్,భార్య శైలజ 36 సంవత్సరాలు ఆర్థిక పరిస్థితి బాగాలేక అనారోగ్యంతో అకాల మరణం చెందడం జరిగింది. వారికి ఇద్దరు చిన్న పిల్లలు కలరు, వారికి సహాయం చేయాలన్న ఉద్దేశంతో పరకాల మున్సిపాలిటీ తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి వారికి 50 కిలోల బియ్యం నిత్యావసర సరుకులు ఇచ్చి వారిని పరామర్శించడం జరిగింది. ఎవరైనా దాతలు వారికి సహాయం చేయగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్ కుటుంబ సభ్యులు మరియు ముష్క దేవేందర్,వడ్ల మొగిలి, పుట్ట రవీందర్,మోత్కూరి మహేందర్,పుట్ట నరేష్, చందుపట్ల వెంకటరెడ్డి,చెల్పూరి రాజు, కందికొండ రాజు, పల్లెబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# హలో మాదిగ ! చలో వరంగల్



**నడికూడ, నేటిధాత్రి:**

మందకృష్ణ మాదిగ పిలుపుమేరకుజి ఓరుగల్లు గడ్డమీద జులై 7న, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ 30వ వసంతాల సంబరాలను పురస్కరించుకొని మాదిగ మహాజన కవాతుకు సిద్ధం చేయడంలో భాగంగా నడికూడ మండల కన్వీనర్ సంగాల సుమన్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నడికూడ మండల ఇన్చార్జి ఏకు శంకర్ మాదిగ విచ్చేసి నడికూడ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నిర్మాణం చేయడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు దుప్పటి శ్రీకాంత్ మాదిగ మాట్లాడుతూ నాయొక్క ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు,సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామ స్థాయిలో బోలోపేతం చేయడంతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పక్షాన 30 సంవత్సరాలుగా ఉద్యమాలు నడిపిస్తూ మాదిగ జాతి గౌరవాన్ని దేశం గర్వించేలా చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వచ్చేనెల జులై 7న జరగబోయే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ఎమ్మార్పీఎస్ నడికూడ నూతన గ్రామ కమిటీ.**

అధ్యక్షుడిగా దుప్పటి శ్రీకాంత్ మాదిగ
అధికార ప్రతినిధిగా కొమ్ము అఖిల్ మాదిగ
ఉపాధ్యక్షులుగా దుప్పటి కృపాకర్,దుప్పటి భాస్కర్ మాదిగ
ప్రధాన కార్యదర్శిగా దుప్పటి సుమన్ మాదిగ,
కార్యదర్శిగా దుప్పటి రాజు మాదిగ,
ప్రచార కార్యదర్శిగా దుప్పటి రమేష్ మాదిగ,
కోశాధికారిగా నేరెళ్ల అరుణ్ కుమార్ మాదిగ,
గౌరవ సలహాదారుగా దుప్పటి సుమన్ మాదిగ,
కార్యవర్గ సభ్యులుగా
దుప్పటి విజేందర్ మాదిగ
దుప్పటి ప్రియరంజన్
దుప్పటి సదానందం మాదిగ
సంగాల విజేందర్ మాదిగ
దుప్పటి అనిల్ మాదిగ
సంగాల సురేష్ మాదిగ
దుప్పటి రాజయ్య మాదిగ
ఇనుగాల పవన్ మాదిగ
దుప్పటి రాజు మాదిగ
దుప్పటి ప్రణయ్ మాదిగలను
ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




# అల్లు అర్జున్ పుష్ప ది రూల్ వాయిదా పడ్డట్టే.

పాన్ ఇండియా, గ్లోబల్ మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మోస్ట్ అవెయిటెడ్ టాలీవుడ్ సినిమా పుష్ప ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. పుష్ప ఫ్రాంఛైజీలో తెరకెక్కుతున్న ఈ సీక్వెల్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 15న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే కొన్ని రోజులుగా సినిమా విడుదల వాయిదా పడుతుందంటూ వార్తలు షికార్లు చేస్తున్నాయి. దీనిపై తాజాగా ఓ క్లారిటీ వచ్చేసినట్టు అర్థమవుతోంది. ఇంతకీ ఎలా అనుకుంటున్నారా..? అల్లు అర్జున్‌కు చాలా సన్నిహితుడైన ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శరత్ చంద్ర నాయుడు చేసిన తన ట్వీట్‌తో ఈ విషయాన్ని చెప్పకనే చెప్పేశాడని అర్థమవుతోంది. పుష్ప ది రూల్ వాయిదా పడటం లేదని ఒక్క ట్వీట్ మా మొహానా పడేయ్ అన్నా..అనే ట్వీట్‌ను ఓ వ్యక్తి శరత్‌చంద్రకు ట్యాగ్ చేశాడు. దీనికి శరత్ చంద్ర నాయుడు స్పందిస్తూ.. చేయలేను.. ఎందుకంటే అవుతుంది కాబట్టి.. అని రీట్వీట్ చేశాడు. ఈ రియాక్షన్‌తో ఇక పుష్ప ది రూల్ వాయిదా దాదాపు ఖరారైనట్టు అర్థమవుతుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమాకు సంబంధించిన చాలా వర్క్ పెండింగ్‌లో ఉండటవే వాయిదాకు కారణమని టాక్ నడుస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్త్ను్నడు. ఇటీవలే లాంఛ్ చేసిన కపుల్ సాంగ్ సూసేకి పాట తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. యూట్యూబ్‌లో 100 మిలియన్లకుపైగా వ్యూస్, 1.67 మిలియన్లకుపైగా లైక్స్‌లో నంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్‌లో నిలిచిందని తెలిసిందే. దీంతోపాటు ఫస్ట్ సింగిల్ పుష్ప పుష్ప సాంగ్ కూడా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతి బాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.






# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్) పండుగ సందర్భంగా నేడు రాజకీయ ప్రముఖులతో పాటు సినీ ప్రముఖులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా ఏపీ ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి పర్యావరణ అటవీ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపాడు. త్యాగనిరతికి ప్రతీక బక్రీద్. ప్రతీ పండగలోను గొప్ప ధార్మిక సందేశం, విశిష్టత నిబిడీకృతమై ఉంటుంది. ఇస్లాం మతంలో విశ్వాసం ఉన్నవారు రంజాన్ ను ఎంత భక్తి , శ్రద్ధలతో జరుపుకొంటారో బక్రీద్ పండుగను కూడా అంతే నిష్టతో చేసుకొంటారు. ప్రవక్త మహ్మద్ త్యాగనిరతిని స్మరించుకుంటూ నిర్వహించుకునే ఈ పండుగ ముస్లింలందరికీ భగవధా నుగ్రహం కలుగచేయాలని ఆకాంక్షి స్తున్నాను. ముస్లింలు అతి పవిత్రంగా భావించే హజ్ యాత్ర కూడా ప్రారంభం అయ్యే ఈ శుభ దినాలలో ఆ భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నాను. అంటూ పవన్ కళ్యాణ్ రాసుకోచ్చాడు.

# దేవర టీం అండ్ ఫ్యామిలీతో థాయ్‌లాండ్‌కు తారక్

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం దేవర కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా విడుదల కానుండగా.. దేవర పార్టు 1 అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. ఇప్పటికే దేవర నుంచి లాంఛ్ చేసిన ఫియర్ సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట మిలియన్లకుపైగా వ్యూస్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తాజాగా నయా షూటింగ్ షెడ్యూల్ అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. తారక్ ఫ్యామిలీ అండ్ దేవర టీంతో కలిసి థాయ్‌లాండ్‌కు వెళ్లాడు. లేటెస్ట్ టాక్ ప్రకారం ఇవాళ ఉదయం థాయ్‌లాండ్‌లో ల్యాండైంది తారక్ టీం. ఈ షెడ్యూల్‌లో జాన్వీకపూర్, తారక్‌పై వచ్చే సాంగ్‌ను చిత్రీకరించబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. ఓ వైపు షూటింగ్‌కు హాజరవుతూనే.. మరోవైపు ఫ్యామిలీతో కలిసి సరదా ట్రిప్‌కు సమయం కేటాయించాలనుకుంటున్నాడట జూనియర్ ఎన్టీఆర్. దేవర నుంచి లాంఛ్ చేసిన గ్లింప్స్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. జాన్వీకి దేవర తెలుగు డెబ్యూ ప్రాజెక్ట్ కావడం విశేషం. ఇప్పటికే దేవర ఒరిజినల్ సౌండ్ ట్రాక్ %సాశ్రీశ్రీఝఱశ్రీప్ష్రమఱస్త్రవతీ% స్టన్నింగ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సెగలు పుట్టిస్తూ.. సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తున్నాడు. ప్రకాశ్ రాజ్, షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



# దెయ్యమై చంపుతుంది ఆ అమ్మాయే

వెన్నెలకిశోర్, నందితా శ్వేత ప్రధానపాత్రల్లో నటించిన హారర్, కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓఎంజీ'. 'ఓ మంచి ఘోస్ట్' అనేది ఉపశీర్షిక. శంకర్ మార్తాండ్ దర్శకుడు. డా.అబినికా ఇనాబతుని నిర్మాత. ఈ నెల 21న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ బంగ్లాలో ఓ అమ్మాయిని చంపేశారు.. ఆ అమ్మాయే దెయ్యమై అందర్నీ చంపేస్తోందని కథలుకథలుగా చెప్పుకుంటున్నారు' అనే డైలాగ్‌తో ఈ ట్రైలర్ మొదలైతే.. 'ఇప్పటివరకూ ఆటాడితే ఎలా ఉంటుందో చూశారు.. ఇక వేటాడితే ఎలా ఉంటుందో చూపిద్దాం' అనే డైలాగ్‌తో ట్రైలర్ ముగిసింది. ఈ సినిమాలో సూపర్ నేచురల్, హారర్, థ్రిల్లింగ్, కామెడీ.. ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉంటాయని, ట్రైలర్‌ని మించే స్థాయిలో సినిమా ఉంటుందని, భయపెడుతూ, నవ్వించే సినిమా ఇదని మేకర్స్ తెలిపారు. నవమి గాయక్, షకలక శంకర్, రజత్ రాఘవ్, తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: ఐ ఆండ్రూ, సంగీతం: అనూప్ రూబెన్స్.



# యాక్షన్ ప్యాక్‌డ్‌గా రవితేజ 'మిస్టర్ బచ్చన్' షో రీల్

టాలీవుడ్ మాస్ మహరాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్' 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాడు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి షో రీల్ పేరిట ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేశారు మేకర్స్. వీడియో మొత్తం డైలాగ్స్ లేకుండా ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా సాగింది ఈ షో రీల్. ఈ చిత్రంలో రవితేజ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతుంది.

